



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com


అనంతపురం
శ్రీ సత్యసాయి

బుధవారం, 17 డిసెంబర్ 2025

పేజీలు 15


## ఓ ఆనంద్ చౌరవ..

# కదులుతున్న నకిలీ దొంగల డొంక!



- ఆ ఉద్యోగులకు కటకటాలు తప్పవంటున్న ఆ శాఖ సిబ్బంది
- గత జేసీ విచారణలోనే బయటపడ్డ డొల్లతనం
- పాలకుల భజన పైరవీలతో డిప్యూటీ ఎంపీడీవోలుగా అవతారాలు
- మరోసారి లోతుగా విచారణకు సర్వం సిద్ధం

**అనంతపురం, మేజర్ న్యూస్:** అప్పుడు అదే మాటే ఇప్పుడు ఇదే మాటే. ఆ ఉద్యోగులకు రాయడం చదవడం కూడా సరిగా రాదు. మొదటి నుండి తప్పుడు సర్టిఫికెట్లతో పాలకుల వద్ద భజన చేస్తూ పైరవీలతో అలా అలా ఉద్యోగాల్లోకి చేరేసి అలా అలా డిప్యూటీ ఎంపీటీవోలుగా ఎదిగిపోయారు. ఇదే విషయాలను "మేజర్ న్యూస్"

4లో



పప్పు శనగకు

## ఎండు తెగుళ్లు..

ఆందోళనలో

## అన్నదాతలు

**పప్పుశనగ పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఏవో రామకృష్ణుడు**

**వేరు కుళ్ళు తెగులు, ఎండు తెగులు నివారణకు సలహాలు సూచనలు**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలో రబీ సీజన్లో రైతులు పప్పుశనగ పంటను సాగు చేశారు. వేరుకుళ్ల తెగుళ్లు, ఎండు తెగుళ్ల సోకడంతో పంట అంతా దెబ్బతినే పరిస్థితి నెలకొందని మండలంలో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా దాదాపు 15వేల ఎకరాల్లో పప్పు శనగ పంట సాగు చేశారు. 60 రోజుల కాలవ్యవధి కలిగిన పప్పు సెనగ ప్రస్తుతం పూతదశ, పిందె దశలో ఉంది. ఒక్కసారిగా ఎండు తెగుళ్ల, వేరు కుళ్ళు తెగులు రావడంతో పంటంతా పూర్తిగా ఎండిపోయి తింటుందని రైతులు వాపోతున్నారు. వ్యాసాపురంలో 2000ఎకరాల్లో పప్పుశనగ సాగు చేశారు. అదే గ్రామానికి చెందిన రైతు సంజప్ప 14ఎకరాల్లో పప్పు శనగ సాగు చేశారు. పప్పు శనగకు ఎండు తెగుళ్ల సోకడంతో పంట అంతా ఎండిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పంట సాగు చేయడానికి ఎకరానికి

03 పేజీలో



ఘనంగా ప్రారంభమైన

## ధనుర్మాస ఉత్సవాలు

**అనంతపురం, మేజర్ న్యూస్ డిసెంబర్ 16:** ఈ నెల 16వ తారీకు (ఈ దినం) నుండి జనవరి 15వ తేది వరకు ఒక నెల రోజుల పాటు గత 19 సంవత్సరాలుగా తపోవనం లోని శివశక్తి సాయి దేవాలయంలో ధనుర్మాస ఉత్సావాలు జరుగుతున్నాయి. అలానే ఈ దినం ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభించారు. "ఉదయం మూడు గంటలకే అక్కడ ఉన్నటువంటి భక్తులు నగర సంకీర్తన కార్యక్రమం లో సోమనాథ్ నగర్, తపోవనం, దాదాపు నాలుగు కిలో మీటర్లు భజన చేసుకుంటూ అన్ని విధులలో ఊరేగింపు సాగింది. ప్రతి ఒక్క గృహినిలు ఆ సమయంలో నిద్ర లేచి స్నానం చేసి ఇంటి ముందర నీకు చెల్లి దేవునికిదేవునికి హరతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం ప్రతి రోజు నెల రోజుల పాటు జరుగుతుంది. అనంతరం లిదేవాలయంలో తిరుపవై పాసురాలు ఒక రోజు ఒక్కటి చొప్పున 30 రోజులు 30 పాసురాలు పారాయణ జరుగుతుంది.

03 పేజీలో

ఈ ఏడాది

సైబర్ నేరాలు

## తగ్గాయి



**కొత్త నియామకాలతో తీరనున్న సిబ్బంది కొరత**

**జిల్లా ఎస్పీ జగదీష్**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మా సిబ్బంది నిరంతరం ప్రజలకు అవగాహన కల్పించడం వల్ల సైబర్ నేరాలు తగ్గుముఖం పట్టాయని జిల్లా ఎస్పీ జగదీష్ వెల్లడించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం ఆయన నియోజకవర్గంలోని డి.హీరేహాళ్ పోలీస్ స్టేషన్ తో పాటు రాయదుర్గం సర్కిల్ పరిధిలోని అర్బన్, రూరల్ పోలీస్ స్టేషన్లను తనిఖీ చేశారు. రికార్డులను , వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను ఆయన పరిశీలించారు. స్టేషన్లో నమోదైన పెండింగ్ కేసులు, కోర్టు సంబంధిత కేసుల స్థితి గతులు, ఎఫ్ఐ ఆర్ లు, కేస్ డైరీలు, జనరల్ డైరీ, స్టేషన్ హౌస్ రికార్డులు, సీజ్ చేసిన వస్తువుల భద్రత అంశాలను తనిఖీ చేశారు. ప్రజల నుంచి వచ్చే పిర్యాదులను నమోదు చేసి, న్యాయబద్ధంగా విచారణ చేపట్టాలని, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సీఐ లను ఆదేశించారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారులు, వృద్ధులకు సంబంధించిన కేసులపై ప్రత్యేక శ్రద్ద వహించాలని, విధుల నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు కమ్యునిటీ పోలీసింగ్ ను బలోపేతం చేయాలని, అసాంఘిక కార్యకలాపాల కట్టడి, గంజాయి వల్ల కలిగే అనర్ధాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాలు, మహిళల భద్రత, శక్తి యాప్ ప్రయోజనాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం స్టేషన్ ఆవరణలో డీఎస్పీ రవిబాబు, సీఐలు జయానాయక్ వెంకటరమణ తో కలిసి మొక్కను నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేపట్టామన్నారు. అందులో భాగంగానే కళ్యాణదుర్గం రూరల్ స్టేషన్, కళ్యాణ దుర్గం డివిజన్ లోని హీరేహాళ్, రాయదుర్గం పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసినట్లు తెలిపారు. జిల్లాలోని సురక్ష, డిజిటల్ వాహనాల ద్వారా

03 పేజీలో

03 పేజీలో

## భజన పోటీల్లో ప్రథమ స్థానం

## సాధించిన రామసాగరం భజన మండలి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధి లోని విరుపాపల్లి గ్రామంలో వెలసిన సద్గురు నారాయణా ర్యరూడ స్వామి వారి 52వ ఆరాధన ఉత్స వాలులో భాగంగా సోమవారం రాత్రి 8 గంటల నిర్వహించిన భజన పోటీలకు 8 గ్రామాలు పాల్గొన్నాయి. హెూరా హెూరీగా నిర్వహించిన భజన పోటీల్లో మొదటి బహుమతి రూ.5000లు రామసాగరం గ్రామానికి, రెండవ బహుమతి రూ.4000లు అవులన్న గ్రామానికి, మూడవ బహుమతి రూ.3000లు నక్కలపల్లి గ్రామానికి,నాలుగవ బహుమతి రూ.2000లు కైరేవు గ్రామానికి, ఐదవ బహుమతి రూ.1000లు ముద్దు నాయన పల్లి గ్రామానికి బహుమతులు ఇవ్వడం జరిగిందని, భజన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ బహుమతుల దాతలు జెడ్పిటిసి మమత భర్త త్రిలోక్ రెడ్డి ఇవ్వడం జరిగింది. వచ్చిన భక్తులకు గాయత్రి మిల్క్ డైరీ అనంతపురం వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణ స్వామి మఠాధ్యక్షులు మారాచి సూర్యనారాయణ స్వామి, సెక్రెటరీ రిటైర్డ్ టీచర్ లక్ష్మీనారాయణరెడ్డి, శ్రీ నారాయణ స్వామి భక్తులు, గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు, 8గ్రామాల భజన సభ్యులు పాల్గొన్నారు.

## అంకంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు టిడిపి నాయకులు మైకు వితరణ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అంకంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామ టిడిపి నాయకులు రూ.15000లు విలువగల మైకును ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి కి అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ టిడిపి నాయకులు (పయ్యావుల సోదరులు) శ్రీనివాసులు, ఆర్థిక మంత్రి కేశవ్ వారి చొరవతో తెలుగు యువత జిల్లా నాయకులు తమ్మినేని పవన్, గ్రామ నాయకులు ఏం.నరేంద్ర చౌదరి, నరసింహులు, టి గోపాల్, ఎం సాగర్, ఎం రవి, కె. సోము, జి లక్ష్మీనారాయణ, సూరప్ప, నారాయణ, పరమేష్, సత్యప్ప ఆధ్వర్యంలో మైకును పాఠశాలకు అందజేయడం జరిగిందని తెలిపారు. అలాగే పదవ తరగతి 2025-26 సం"లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థికి రూ.5000లు బహుమతిని మాదినేని సాగర్ ఇస్తానని ప్రకటించినందుకు, ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు, కమిటీ చైర్మన్ లు బి వెంకటేష్, టి సురేష్ మరియు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## వాహనాల బహిరంగ వేలం



కంబదూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఈ నెల 19వ తేదీన కంబదూరు ప్రొహిబిషన్ వ ఎక్సైజ్ స్టేషన్ నందు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్ బి రామమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పలు నేరాల్లో స్వాదినం చేసుకున్న వివిధ వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించబడును. వేలం నందు పాల్గొను వారు వారి యొక్క ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ జిరాక్స్ లు (జీ ఎస్ టి వుండవలెను) తీసుకొని 19వ తేదీన రూ.3000లు కట్టి ఎంట్రీ పాస్ పొందవలెను. అలాగే వేలంలో తీసుకున్న వాహనాలకు ఆ రోజే మొత్తం డబ్బును చెల్లించి వాహనాలను తీసుకొని పోవలసిందిగా ఎక్సైంజ్ సిఐ సునీల్ కుమార్ ఓ ప్రకటనలో తెలియజేశారు.

## ఇంచార్జ్ ఎంపీపీగా నాగరత్నమ్మ



బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ : మండల ప్రజా పరిషత్ ఇన్చార్జ్ ఎంపీపీగా నాగరత్నమ్మ ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. నూతన ఎంపీపీని ఎంపిక చేసే వరకు నాగరత్నమ్మ బాధ్యతలో ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లోకేష్, బొమ్మనహాళ్, మండలం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ రామాంజనేయులు, గౌరీ శంకర్, అనిల్ కుమార్, ఆనంద రెడ్డి, అనిల్ రెడ్డి, నుంకేష్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్ విజేత బ్రహ్మసముద్రం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలో ఎర్రగుడి క్రీడా మైదానంలో కళ్యాణదుర్గం డివిజనల్ క్రికెట్ ఫైనల్స్ పోటీలో మంగళవారం నిర్వహించారు. ఫైనల్ లో బ్రహ్మసముద్రం మండలం కనేకల్ మండలం పోటీపడ్డాయి. మొదటి బ్యాటింగ్ చేపట్టిన బ్రహ్మసముద్రం మండలం నిర్ణీత 15 ఓవర్లలో 124/5 సాధించారు, తర్వాత బ్యాటింగ్ చేపట్టిన కనేకల్ జట్టు నిర్ణీత 15 ఓవర్లకు 108/8 చేసింది. 16రన్లతో బ్రహ్మసముద్రం మండలం జట్టు విజయం సాధించి ఈ నెల 22, 23వ తేదీలలో అనంతపురంలో జరిగే జిల్లాస్థాయి పోటీలకు అర్హత సాధించింది. ముగింపు బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డీఈవో గుత్తి పాటిల్ మల్లారెడ్డి, ఎంఈఓలు, హరికృష్ణ, వేణుగోపాల్, భవాని శంకర్, కళ్యాణదుర్గం డివిజనల్ కోఆర్డినేటర్ కె గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఈఓ మాట్లాడుతూ కూటమిప్రభుత్వం ఉపాధ్యాయులకు చక్కటి అవకాశాన్ని కల్పించిందని, ఈ సదవకాశాన్ని కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మారుమూల ప్రాంతంలో ఇక్కడ ఎలాంటి సౌకర్యాలు లేని ప్రాంతంలో కూడా ఇన్ని జట్లు వచ్చి ఇక్కడ పాల్గొనడం ఎర్రగుడి గ్రామానికి విశేషమని ఈ క్రీడా మైదానాన్ని ఇంత చక్కగా తీర్చిదిద్దిన ఎర్రగుడివాసులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ టోర్నమెంట్ కు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విజయం సాధించిన బ్రహ్మసముద్రం మండలం జట్టుకు మెడల్స్ తోపాటు విన్నర్స్ కప్పును అందజేశారు. ఈ కార్యక్రమంలో పీడీలు గంగాధర్, శ్రీనివాసరెడ్డి, సిద్దన్న, శివకేశవులు తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పురుషుల, మహిళలు జూనియర్ బాల బాలికల ఖోఖో జట్ల ఎంపిక



ఉరవకొండ, మేజర్ న్యూస్ : స్థానిక ఎస్.కె ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామేదానంలో మంగళవారం ఖో ఖో సీనియర్ పురుషులు, మహిళలు, జూనియర్ బాల బాలికల అనంతపురం జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు హెచ్ఎం సత్యనారాయణ, ఆంధ్ర ఖో ఖో అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుల్లారెడ్డి తెలిపారు. ఖో ఖో జిల్లా జట్టు ఎంపిక కార్యక్రమానికి హెచ్ఎం సత్యనారాయణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఆంధ్రా కోకో అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుల్లారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు మారుతి ప్రసాద్, టి. ప్రభాకర్, పి. రాఘవేంద్ర, టి. రాము, ఏ. రమేష్, కె. రాజేష్, సురేష్, ఎస్.కె ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కాశీ విశ్వనాథరెడ్డి, అష్రాఫ్ పాల్గొన్నారు. జిల్లా జట్టు ఎంపికకు దాదాపుగా 200మంది క్రీడాకారులు హాజరైనట్లు తెలిపారు. నిర్వాహకులు క్రీడాకారులను పరిచయం చేసుకొని, ఖో ఖో క్రీడలో క్రీడాకారుల ప్రతిభను పరిశీలించి, మంచి నైపుణ్యం ప్రదర్శించిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. డిసెంబర్ 19 నుంచి 21వ తేదీ వరకు జై పంగులూరు ప్రకాశం జిల్లాలో జరిగే జూనియర్ బాల బాలికల రాష్ట్ర స్థాయి పోటీలలో అనంతపురం జూనియర్ బాల బాలికల జట్టు పాల్గొంటారని చెప్పారు. ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు కృష్ణాజిల్లా గుడివాడలో జరిగే సీనియర్ పురుషుల, మహిళల రాష్ట్రస్థాయి పోటీలలో అనంతపురం జిల్లా పాల్గొంటుందని ఆంధ్ర ఖో ఖో అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుల్లారెడ్డి వెల్లడించారు.

## ప్రతి చిన్నారికి చుక్కల మందు వేయాలి

### మండల స్థాయి పల్స్ పోలియో టాస్క్ ఫోర్స్క కమిటీ సమావేశం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పోలియో చుక్కల కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని, ప్రతి చిన్నారికి చుక్కల మందు వేయాలని ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో మండల స్థాయి పల్స్ పోలియో టాస్క్ ఫోర్స్క సమావేశాన్ని ఎంపీడీవో రవి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. డిసెంబర్ 21వ తేదీ నుంచి 23 వరకు నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో మండల వ్యాప్తంగా 0 నుంచి 5 ఏళ్ల లోపు ఉన్న 9863 మంది చిన్నారులకు 54 పోలియో చుక్కల కేంద్రాలలో చుక్కల ముందు వేయాల్సి ఉందని గుర్తు చేశారు. డిసెంబర్ 22 , 23వ తేదీలలో ఇంటింటికి వెళ్లి తప్పిపోయిన పిల్లలకు చుక్కల మందు వేయాల్సి ఉందని చెప్పారు. అన్ని శాఖల సమన్వయంతో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాకెట్ల, పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ పావని, డాక్టర్ లక్ష్మీ చందన, సిహెచ్సి వైద్యాధికారిణి డాక్టర్ సాహితి, మండల విద్యాశాఖ అధికారి హెచ్ ఈశ్వరప్ప, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు ఎస్. ఎండి షఫీ, యు వెంకటరమణ, సూపర్వైజర్లు శేఖర్, యుగంధర్, హెల్త్ అసిస్టెంట్ లో నిమ్మల వెంకటేష్, ప్రసాద్ రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## విడపనకల్, గడేకల్ లో పొలం పిలుస్తోంది కార్యక్రమం




విడపనకల్, మండల కేంద్రం విడపనకల్, గడేకల్ గ్రామాల్లో ఏవో హెచ్ పెన్నయ్య ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య రైతులు సాగుచేసిన పప్పు శనగ పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతం పంట పూత దశ నుంచి పిందె దశలో ఉన్నట్లు తెలిపారు. పురుగు ఉద్ధృతి ఎక్కడా కనిపించడం లేదని, అయితే ఎండు తెగులు ప్రతి పొలంలో అక్కడక్కడా కనిపిస్తోందని తెలిపారు. దీని నివారణకు టేబు కొనజోల్ 30 ఎం ఎల్ ఒక ఎకరానికి లేదా హెక్సా కొనజోల్ 2ఎం ఎల్ లీటర్ నీటికి కలిపి పిసికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. మొక్క మొదలులో బాగా తడిచే విధంగా పిచికారి చేసినట్లయితే తెగులు ఉద్ధృతి తగ్గుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కైలాస్ నాథ్, రైతులు జయసింహ, భాస్కర్, వెంకట నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చిరుత దాడితో రైతుకు భారీ నష్టం

### భయాందోళనలో తిమ్మాపురం గ్రామస్తులు

కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండలంలోని తిమ్మాపురం గ్రామ శివారులో చిరుత కలకలం సృష్టించింది. మంగళవారం తెల్లవారుజామున గ్రామ శివారులోకి వచ్చిన చిరుత రెండు ఆవు దూడలను చంపి తినేసింది. ఈ ఘటనలో రాధాకృష్ణ అనే రైతుకు చెందిన పశువులు మృత్యువాత పడటంతో ఆయన తీవ్రంగా నష్టపోయారు. ఇదే ప్రాంతంలో గతంలో కూడా చిరుత దాడులు జరిగాయని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికే ఐదు సార్లు చిరుత పశువులపై దాడి చేసి ఐదు పశువులను చంపేసిందని వారు ఆరోపిస్తున్నారు. చిరుత సంచారంపై ఫారెస్ట్ అధికారులకు పలుమార్లు సమాచారం ఇచ్చినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. చిరుత కారణంగా పొలాలకు వెళ్లేందుకు కూడా భయపడుతున్నామని, పిల్లలు%-%పశువుల భద్రతపై ఆందోళన నెలకొందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే స్పందించి చిరుతను పట్టుకొని మరొక అటవీ ప్రాంతానికి తరలించాలని ఫారెస్ట్ శాఖను గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



## ఘనంగా ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆ తరువాత జనవరి నెలలో లిసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో లో రేపల్లె ఉత్సవం కూడారై గోదమ్మ వారికి సారేగోదా రంగనాథ కళ్యాణం, 15వ తారీఖున సంక్రాంతి పండుగ రోజు రంగనాథ స్వామి రథోత్సవం జరుగును అని సాయి ట్రస్ట్ ఏవో పి రాఘవేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త శ్రీరాములు దేవేంద్ర నాగరాజు బ్రహ్మానంద రెడ్డి సాయి ట్రస్ట్ రాఘవేంద్ర విజయ భాస్కర్ మహిళా మండలి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## " జన్మభూమి ఎక్స్ ప్రెస్ టైమింగ్స్ మారాయి.."




గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: తెలుగురాష్ట్రాల్లోని విశాఖపట్నం-లింగంపల్లి-విశాఖపట్నం మధ్య తిరిగే జన్మభూమి ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసుల వేళలను సవరిస్తూ రైల్వేశాఖ ఆదేశాలు జారీచేసింది. విశాఖపట్నం నుంచి లింగంపల్లి వెళ్ళే నంబర్ 12805 జన్మభూమి ఎక్స్ ప్రెస్ రైలు ఫిబ్రవరి 15 నుంచి ప్రతిరోజూ ఉదయం 06:20 గంటలకు విశాఖ నుంచి బయలుదేరి దువ్వాడ 06:43/45, అనకాపల్లి 06:58/07:00, యలమంచిలి 07:13/15,తుని 07:38/40, అన్నవరం 07:58/08:00, సామర్లకోట 08:33/35, రాజమండ్రి 09:18/20, తాడేపల్లిగూడెం 10:03/05, ఏలూరు 10:43/45, నూజివీడు 11:03/05, విజయవాడ 12:02/12, తెనాలి 12:45/55, గుంటూరు 01:45/50, సత్తెనపల్లి 13:56/57, పిడుగురాళ్ల మధ్యాహ్నం 02:22/23, నడికూడి 02:43/44, మిర్యాలగూడ 03:12/13, నల్గొండ 03:42/43, రామన్నపేట సాయంత్రం 04:14/15,చర్లపల్లి 06:05/07, సికింద్రాబాద్ 06:25/30, బేగంపేట్ 06:41/42, లింగంపల్లికు అదేరోజు రాత్రి 07:15 గంటలకు చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో లింగంపల్లి నుంచి విశాఖ వెళ్ళే నంబర్ 12806 జన్మభూమి ఎక్స్ ప్రెస్ రైలు ఫిబ్రవరి 15 నుంచి ప్రతిరోజూ ఉదయం 06:55 గంటలకు లింగంపల్లి నుంచి బయలుదేరి బేగంపేట్ 07:19/20, సికింద్రాబాద్ 07:35/40, చర్లపల్లి 07:59/08:00, రామన్నపేట 08:29/30, నల్గొండ 08:59/09:00, మిర్యాలగూడ 09:29/30, నడికూడి 09:50/10:00, పిడుగురాళ్ల 10:19/20, సత్తెనపల్లి 10:44/45, గుంటూరు 11:35/45, తెనాలి 12:50/55, విజయవాడ మధ్యాహ్నం 01:30/40, నూజివీడు 02:13/15, ఏలూరు 02:43/45, తాడేపల్లిగూడెం 03:13/15, రాజమండ్రి 04:08/10, సామర్లకోట 04:53/55, అన్నవరం 05:23/25, తుని 05:43/45, యలమంచిలి 06:08/10, అనకాపల్లి 06:33/35, దువ్వాడ 07:08/10, విశాఖపట్నంకు రాత్రి 07:50 గంటలకు చేరుకుంటుంది.

### విద్యార్థిని బట్టలూడదీసి కొట్టిన

## శ్రీ చైతన్య స్కూల్ టీచర్

**విషయం తల్లిదండ్రులకు చెబితే చంపేస్తానంటూ ప్రిన్సిపల్ బెదిరింపులు**



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : తరగతి గదిలోనే విద్యార్థులు అందరి ముందు ఒక విద్యార్థిని బట్టలూడదీసి కొట్టిన సంఘటన గుంతకల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలలో జరిగింది. గత శుక్రవారం రోజు శ్రీ చైతన్య పాఠశాలలోనే ఒక విద్యార్థి తన చేతివ్రాత సరిగ్గా లేదని ఆవేశానికి గురైన స్కూల్ టీచర్ తరగతిలోనే విద్యార్థులు అందరి ముందు ఆ విద్యార్థి యొక్క బట్టలు వుడదీసి కొట్టింది దాంతో ఆ విద్యార్థి ఇంటికెళ్లి వారి తల్లిదండ్రులకు తెలిపాడు. వారు వచ్చి సంబంధిత ప్రిన్సిపాల్ కు విషయం తెలియజేయగా సరే నేను సర్ది చెప్తానని వారికి చెప్పి ఇంటికి పంపించాడు ప్రిన్సిపల్. విద్యార్థిని సర్ది చెప్పకుండా ఇంకా గోడకు కొట్టి విద్యార్థిని గుద్దాడు. దాంతో ఆగకుండా జరిగిన విషయం ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు చెబితే చంపేస్తానని కూడా బెదిరించాడు. దీనికి భయపడిన ఆ విద్యార్థికి ఆ రోజు రాత్రి ఫిట్స్ వచ్చాయి. దీంతో విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థిని అడగడంతో జరిగిన విషయం చెప్పాడు. దాంతో ఆ తల్లిదండ్రులు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులకు విషయం తెలియజేశారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థి తల్లిదండ్రులు అందరు వెళ్లి ప్రిన్సిపాల్ తో మాట్లాడగా మొదట్లో వారితో గొడవకు దిగాడు, తర్వాత మళ్లీ ఇలాంటి సంఘటన జరగదని సర్ది చెప్పి పంపించాడు. విద్యార్థులు సరిగ్గా చదవకపోయినా, ఏవైనా తప్పు చేస్తే ఆ విద్యార్థిని చిన్న దెబ్బ కొట్టి వదిలేయకుండా ఇంతటి టార్చర్ చేస్తే ఎలా అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

## సహకార సంఘం వ్యవస్థను పటిష్టం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం వ్యవస్థను బలోపేతం చేసి రైతులను, అందులో పనిచేస్తున్న ఉద్యోగస్తులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సిఐటియు జిల్లా కార్యదర్శి జివిఎల్ నరసింహులు పేర్కొన్నారు. మంగళవారం పుట్టపర్తి ఏ డి సి సి బ్యాంక్ ఎదుట సహకార ఉద్యోగుల సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి బ్యాంకు ఎదుట బైఠాయించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జీవో నెంబర్ 36 అమలు చేయాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని ,2019-2024 వేతన సవరణ చేయాలని, గ్రాడూటీ అమలు చేయాలని ,డ్యూలో పెట్టిన జీతాలను రద్దు చేయాలని, ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, 2019 తర్వాత చేరిన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, సొసైటీ లాభనష్టాలతో సంబంధం లేకుండా జీతాలు చెల్లించాలని షేర్ ధరల పై డ్యూ డెంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగానికి వెన్నెముకగా ఉన్న సహకార సంఘాలను బలోపేతం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల సమస్యలతో పాటు రైతుల సమస్యలను కూడా పరిష్కరించాలన్నారు. చిన్న సన్న కారు రైతులకు వెన్నెముకగా ఉన్న సహకార వ్యవస్థను పటిష్టం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ధర్నా అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కో-ఆపరేటివ్ అధికారి కృష్ణ నాయక్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఏ సిఎస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జివిఎల్ నరసింహులు, అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు, హరికృష్ణ, కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి పైపల్లి గంగాధర్ యూనియన్ నాయకులు హనుమంత్ రెడ్డి, దామోదర, అన్వర్, రామాంజి, భారతి, నాగవేణి తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నాకు కోఆపరేటివ్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీరాములు, లీలావతమ్మ, ఏ డి సి సి బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ నాయకురాలు సుమిత సంఘీభావం తెలిపారు.

## విస్తృతంగా అవగాహన ఈ ఏడాది సైబర్ నేరాలు

▸▸ మొదటి పేజీ తరువాయి



తగ్గాయి. కల్పించడం ద్వారా సైబర్ నేరాలు తగ్గాయన్నారు. కొత్తగా ఎంపికైన పోలీసులకు ముఖ్యమంత్రి నియామక పత్రాలు అందజేస్తున్నారన్నారు. కొత్తనియామకాల ద్వారా అనంతపురం జిల్లాకు 300 మంది పోలీసులు 20 మంది ఎస్ఐ లు వస్తున్నారని, తద్వారా సిబ్బంది కొరత తీరి, ట్రాఫిక్ నియంత్రణ జరుగుతుందన్నారు. అదనపు భవనాల కోసం ప్రతిపాదనలు పంపామని, నిధులు మంజూరై అనుమతులు రాగానే భవననిర్మాణ పనులు చేపడతామన్నారు. అంతకు ముందు ఆయన మురడి ఆంజనేయస్వామి దేవాలయం, పట్టణంలోని దశభుజగణపతి ఆలయాల్లో స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. స్టేషన్ కు చేరుకున్న ఎస్పీ కి ఎస్ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం, డి. హీరేహాళ్, కణేకల్లు ఎస్ ఐలు ప్రసాద్, గురుప్రసాద్ రెడ్డి, నాగమధు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### ఎస్పీ చేతుల మీదుగా సీసీ కెమెరాల వితరణ:

పట్టణంలోని ఆల్ మర్చెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.1,30 లక్షల విలువ చేసే 15 సీసీ కెమెరాలను ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ కు అందజేశారు. అలాగే స్టేషన్ సిబ్బందికి పాటిల్ అజయ్ హెల్మెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ మర్చెంట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చన్నవీరప్ప, ఇస్మాయిల్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ధనార్జున, కంసలి నాగరాజు, గని పాల్గొన్నారు.

## పప్పు శనగకు ఎండు తెగుళ్లు.. ఆందోళనలో అన్నదాతలు


▸▸ మొదటి పేజీ తరువాయి



రూ.10వేల వరకు పెట్టుబడులు పెట్టామని, పంట పూర్తిగా దెబ్బతినడంతో లక్షలాది రూపాయలు నష్టపోయే పరిస్థితి నెలకొందని, పంటను ఎలా కాపాడుకోవాలో దిక్కుతోచడం లేదని రైతు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం వ్యాసాపురం గ్రామంలో పప్పు శనగ పంట సాగుచేసిన పొలాలను మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పప్పు సెనగ పంటలో వేరు కుళ్ళు తెగులు ఎండు తెగులు సోకినట్లు గుర్తించారు. తెగుళ్ల నివారణకు రైతులకు అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఏవో రామకృష్ణుడు మాట్లాడుతూ వేరు కుళ్ళు తెగులు ఫ్యూజీరియం అనే శిలీంద్రం వల్ల వ్యాప్తి చెందుతుందని, భూమిలో తేమశాతం ఎక్కువగా ఉన్నప్పుడు ఈ తెగులు సోకే అవకాశం ఉన్నట్లు గుర్తు చేశారు. ఈ తెగులు సోకిన మొక్కలు వేరు కుళ్ళిపోయి నల్లగా మారి వేరు పోషక పదార్థాలు, నీటిని గ్రహించలేని స్థితిలో ఉంటుందని చెప్పారు. కావున చెట్టు ఎండిపోయి వడలిపోయి చనిపోతుందని, దీని నుంచి దిగుబడి కూడా తగ్గిపోతుందని తెలిపారు. అదేవిధంగా ఎండు తెగులు క్లెరోషియం అనే ఫంగస్ వల్ల వ్యాపిస్తుందని, ఈ తెగులు సోకిన మొక్కలకు మొక్క మొదలు భాగంలో నల్లగా మారి కాండం పైన అక్కడక్కడ వలయకార గోధుమ రంగు మచ్చలు ఏర్పడి చెట్టు పైనుంచి కిందికి ఎండిపోతుందని సూచించారు. తద్వారా దిగుబడి తగ్గిపోతుందన్నారు. తెగుళ్లు నివారణకు ట్రైకోడెర్మా విరిడి విత్తన శుద్ధి చేసుకోవాలని చెప్పారు.10 గ్రాములు ఒక కేజీ విత్తనానికి కలపాలని, లేదా ఎవరి గోల్ అనే మందును 100 ఎంఎల్ ఒక క్వింటాల్ విత్తనానికి కలపాలని తెలిపారు. టేబు కొనజోల్ అనే మందును 1ఎంఎల్ ఒక లీటరు నీటికి లేదా హెక్సా కొనజోల్ 2ఎం ఎల్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేస్తే సరిపోతుందన్నారు. ప్రతి ఏడాది ఒకే పంట సాగు చేయడం వలన వేరు కుళ్ళు తెగులును కలగజేసే శిలీంద్రము భూమిలో ఉండి శనగ పంటకు సోకే ప్రమాదము ఉన్నట్లు తెలిపారు. పంట మార్పిడి పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటనారాయణ, వీహెచ్ఏ ఎం కవిత గ్రామ రైతులు పాల్గొన్నారు.


## 9మంది జూదరులు అరెస్ట్

**30,600 నగదు,రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం**



కుందుర్పి(మేజర్ న్యూస్) పేకాట స్థావరంపై దాడి చేసి పలువురు పేకాటరాయులతో పాటు నగదు,ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్న సంఘటన మంగళవారం మండల పరిధిలో చోటుచేసుకొంది. మండలపరిధిలోని ఎర్రగుంట నుండి చింతర్లపల్లికి వెళ్లే రహదారి సమీపంలో పేకాటఆడుతున్న సంగతిని తెలుసుకున్న పోలీసులు సీఐ నీలకంఠేశ్వర్ పర్యవేక్షణలో కుందుర్పి పిఎస్ఐ చిన్నరాయుడు, తనసిబ్బందితో పేకాట స్థావరంపై దాడిచేసి 9మంది పేకాటరాయుడులను అరెస్టుచేసి,వారివద్ద నుండి రెండుద్విచక్ర వాహనాలు, 30,600 నగదును స్వాధీనం చేసుకొని కేసునమోదు చేశారు.

## గుర్తు తెలియని వృద్ధుడు మృతి



అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 16: నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో గుర్తు తెలయని వృద్ధుడు మృతి చెందిన ఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. అతను తమిళనాడుకు చెందిన భీమన్ గా పోలీసులు వెల్లడించారు. దీంతో మృతదేహాన్ని మార్చురీ లో భద్రపరిచారు.




## దేవుడు మనిషిగా భూలోకానికి రావడమే
# అతిపెద్ద క్రిస్మస్ బహుమతి

- జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్
ప్రీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య ప్రసంగికులు అబ్రహం
- క్రైస్తవ సోదరులకు ఆర్థిక సహాయం, 200 మంది పేదలకు నూతన వస్త్రాల పంపిణీ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** మానవుల కోసం ఈ లోకానికి యేసయ్య రావడమే అతిపెద్ద క్రిస్మస్ బహుమతి అని పాస్టర్ అబ్రహం పేర్కొన్నారు. అనంతపురం డిస్టిక్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి గ్రామంలోనీ ఏసు కృపా మందిరం మైదానంలో ప్రీ క్రిస్మస్ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హొసన్నా మినిస్ట్రీస్ గోరంట్ల, గుంటూరు జిల్లాకు చెందిన పాస్టర్ అబ్రహాము ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. క్రీస్తు మానవునిగా జీవించడానికి ఈ లోకానికి వచ్చారని, క్రీస్తు స్వరూప్యంలోకి సేవకులు మార్చబడాలని ,క్రీస్తును గూర్చి ఇతరులకు జీవితాల ద్వారా తెలియజేయాలని సూచించారు. మానవజాతి కోసమే దేవుడు మానవునిగా ఈ లోకానికి వచ్చి ఒక మాదిరి కరమైన జీవితం జీవించి మానవుల కొరకు ప్రాణం పెట్టి చనిపోయారని, ఆయన చెప్పిన విధముగా త్వరలో తిరిగి రానయున్నాడనీ తెలిపారు. దేవుని ఎదుర్కొనుటకు సిద్ధపడుతూ ఇతరులను సిద్ధపరచాలని, దేవుడు మనిషిగా భూలోకానికి రావడమే క్రిస్మస్ బహుమతి అని బోధించారు. తదనంతరం అతిధులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి చేతులమీదుగా 200 మంది అసోసియేషన్ సభ్యులకు క్రిస్మస్ కానుకగా 1000 రూ. ఆర్థిక సహాయం సూట్ కేస్ అందజేశారు. 200 మంది పేద ప్రజలకు నూతన వస్త్రములు బహుకరించారు. టిడిపి నాయకులు, సామాజికవేత్త ఎన్ మధు రాయల్ గారు సామాజికవేత్త 65 మంది పేద ప్రజలకు నూతన వస్త్రములు బహుకరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్కు , జాయింట్ సెక్రెటరీ పాస్టర్ వి మనషే, సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్ , ట్రెజరర్ పాస్టర్. కె. జీవన్ బాబు , ఎగ్జిక్యూటివ్ పాస్టర్. శాంత వర్ధన్ , పాస్టర్. జహంగీర్ జాషువా , పాస్టర్ లాబాన్ , పాస్టర్ విజయ్ సింహ పాల్గొన్నారు. రెవరెండ్ డాక్టర్ బందెల రాజు , ఏవో బైబిల్ మిషన్ గౌరవ అధ్యక్షులు వైసిపి నాయకులు ధనుంజయ యాదవ్, జనార్దన్ రెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రామసుబ్బారెడ్డి, పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, వివిధ ప్రాంతాల నుంచి పాస్టర్లు, ప్రముఖుల రాజకీయ నాయకులు, సంఘాల నాయకులు, సామాజికవేత్తలు, పలువురు ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు. తదనంతరం గౌరవ అతిధులను మూమెంటో శాలువాతో సత్కరించారు. అనంతరం ప్రేమ విందుతో కార్యక్రమం ముగించారు.

# అనుకున్నది అనుకున్నట్టుగానే..




- ఆంజనేయ నీ దాసుడిని తరిమేశారు..!
- వారందరి కన్ను ఆ గుప్త నిధిపైనేనా?
- ఒక్కటిగా గుడి ఆదాయ వనరులను కొల్లగొట్టేందుకు ప్రణాళికలు
- కలెక్టరేట్ ఎదుట పూజారి కన్నీటి నిరసన
- మద్దతుగా నిలిచిన మాజీ మంత్రి శైలజానాథ్
- పూజారి మాటలతో వెలుగులోకి ఎన్నో విషయాలు



కలెక్టరేట్ ఎదుట నిరసన

**అనంతపురం డిసెంబర్ 16 మేజర్ న్యూస్:** అనుకున్నది అనుకున్నట్లుగానే శింగనమలలో కొలువుధీరిన దుర్గ ఆంజనేయ స్వామి రూ, 6కోట్ల ఆదాయం, ఆలయ ప్రాంగణంలోని నిక్షిప్త నిధులపై కన్నేశారా, అందులో భాగమే పూజారిని తరిమేశారా అనేలా పలు అనుమానాలకు తావిచ్చేలా అక్కడ వ్యవహారం తయారైందని తెలిసింది. అత్యంత విశ్వసనీయ వర్గాలు ఆ దేవాలయ పూజారి తెలిపిన మాటల్లోకి వెళ్తే..దుర్గ ఆంజనేయ స్వామి దేవాలయంలో కాసుల కక్కుర్తి తో కొందరు నేతలు స్వార్థం తో వ్యవహరిస్తున్నారని తెలిసింది. అక్కడి ఆ కొందరి అవినీతి అక్రమాలకు ఎక్కడ ఈ పూజారి అడ్డు వస్తాడో అన్న ఒక్క అనుమానంతోనే అనుకున్నది అనుకున్నట్టుగానే ఆ ఆంజనేయుడికి దాసుడిగా పూజలు అందిస్తున్న గుడి పూజారినీ గుడి నుండి వెల్లగొట్టారన్న బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మొదటగా గుడి ఆదాయమైన రూ, కోట్లను కాజేసే ప్రయత్నంలో భాగంగా ఇది జరిగిందా, అని అందరూ భావిస్తున్న తరుణంలో పూజారి మాటల్లో నుండి వెలువడిన మరికొన్ని విషయాలు విన్న ప్రతి ఒక్కరూ అవాక్కు కావడమే విశేషంగా మారింది. స్వామికి సంబంధించిన పురాతన గుప్తనిధులు సైతం ఆ ప్రదేశంలో నిక్షిప్తమైనాయనీ వాటిని వారి వారి పరం చేసుకునేందుకు ఎక్కడ ఈ పూజారి అడ్డొస్తాడో అన్న అనుమానంతోనే ఆ పూజారిని గుడిలో లేకుండా చేశారన్న బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనా మంగళవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా దేవాలయ పూజారి కన్నీటితో నిరసన తెలియజేయడాన్ని పలువురు పలు రకాలుగా సానుభూతిని వ్యక్తం చేశారు. రాత్రి చలికి కూడా బెదరకుండా పూజారి చేస్తున్న నిరసనకు సింగనమల వైసీపీ సమన్వయకర్త, మాజీ మంత్రి డాక్టర్ సాకే, శైలజనాథ్ తన సంపూర్ణ మద్దతు తెలియజేసి , ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. అయితే ఆ దేవాలయానికి సంబంధించిన మరిన్ని విషయాలను బహిర్గతం చేసేందుకు పూజారి భయపడుతున్నారని, తనకు స్థానిక ప్రజాప్రతినిధులు, కొందరు అధికారుల వల్ల ప్రాణహాని ఉందని చెబుతున్నారే తప్ప స్వామివారి ఆస్తులు సంపద ఎంత అవి ఎవరెవరు వారి పరం చేసుకోవాలని చూస్తున్నారు అన్న వివరాలు స్పష్టంగా తెలియాల్సి ఉంది.




దేవాలయ పూజారి కలెక్టర్‌కు సమర్పించిన అర్జీ



పూజారికి మద్దతుగా నిలిచిన మాజీ మంత్రి డాక్టర్ సాకే. శైలజా నాథ్

## ఓ ఆనంద్ చొరవ..
# కదులుతున్న నకిలీ దొంగల డొంక !

స్పష్టంగా అందరికీ అర్థమయ్యేలా నవంబర్ 8న డిప్యూటీ ఎంపీడీవోలుగా 'నకిలీ ఉద్యోగులు' అంటూ ఒక కథనాన్ని, డిసెంబర్ 9న "డిప్యూటీ ఎంపీడీవో పదోన్నతుల్లో నకిలీ గాళ్ళకు పెద్దపీట" అంటూ మరో కథనాన్ని పక్కా ఆధారాలతో వారు తెచ్చుకున్న నకిలీ ధృవపత్రాలను పొందపరుస్తూ వరస కథనాలను ప్రచురించడం జరిగింది. ఆ కథనాల్లో స్పష్టంగా మరీ ముఖ్యంగా వై. షేక్షావలి టెన్త్ క్లాస్ మార్క్స్ కార్డు, టీసీ లో ఉన్న తేడాలు, ఒక్కో దానిలో ఒక్కోరకంగా జనన ధ్రువీకరణ తేదీనీ పొందుపరచుకోవడం. టీసీ లో కనపరచని ఐడెంటి మచ్చలను, టెన్త్ మార్క్స్ కార్డు లో కనపరచడం ఒకెత్తు అయితే అకౌంట్ టెస్ట్ పేపర్ వన్ పాస్ కాకుండానే అయినట్లుగా ఎస్ ఆర్ లో నమోదు చేసుకొని ప్రభుత్వాన్ని మోసం చేశాడు. ఇదే కాకుండా ఆ జిల్లా పరిషత్ కార్యాలయంలోని ఆ కొందరు ఉద్యోగులను సాకుగా చూపి కర్ణాటకలో ఇన్స్టిట్యూట్ లేని చోట ఉన్నట్లుగా ఆంధ్రకు సమానం కాని కర్ణాటక దొంగ షార్ట్ హ్యాండ్ సర్టిఫికెట్లు తెచ్చుకొని పదోన్నతులు పొందడం విశేషం. ఈ షేక్షావలిని చూసి మరికొందరు ఉద్యోగులైన అక్బర్ వలి, నాగభూషణ్ రెడ్డి,అదే బాటలో అదే దొంగ నకిలీ కర్ణాటక సర్టిఫికెట్లు తెచ్చుకొని ఒకరు డిప్యూటీ ఎంపీడీవో గా మరొకరు ఏవో గా పదోన్నతులు పొందేశారు. అందుకు సంబంధించిన కర్ణాటక సర్టిఫికెట్లను ఈ కథనం వెంట మరోసారి జతపరచడం జరుగుతోంది. గతంలోని ఈ ఉద్యోగుల విషయంపై "మేజర్ న్యూస్" వరుసగా కథనాలు ప్రచురించడం అప్పటి కలెక్టర్ గంధం చంద్రుడు చొరవ చూపి విచారణ అధికారిగా జాయింట్ కలెక్టర్ ఢిల్లీ రావును ఏర్పాటు చేయడం తెలిసిందే. ఆ జాయింట్ కలెక్టర్ సైతం నిష్పక్షపాతంగా విచారణ చేసి చర్యలు తీసుకునే సమయంలో బదిలీపై వెళ్లిపోవడంతో ఆ ఫైల్ కాస్త కలెక్టర్ కార్యాలయంలోనీ ఓ కలెక్టర్ సీ సీ మాయం చేసిన విషయాన్ని కూడా స్పష్టంగా ప్రచురించాము ఇది గడిచిన విషయం. అయితే ఆ ఉద్యోగులకు మళ్లీ డిప్యూటీ ఎంపీడీవోలుగా పదోన్నతులు కల్పించడంపై మేజర్ న్యూస్ మరో రెండు కథనాలను కూడా ప్రచురించింది. అయితే ఈ కథనాలపై అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ప్రత్యేక చొరవ చూపిస్తున్నట్లే కనబడుతుంది. ఈ ఉద్యోగుల విషయంపై గతంలోనే లిఖితపూర్వకంగా కొందరు మీడియా, కుల సంఘ నాయకులు కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కు ఫిర్యాదు కూడా చేశారని తెలిసింది. వాటి పర్యవస్థానమే నేడు ఆ ఉద్యోగుల విద్యా అర్హత ధ్రువీకరణ పత్రాలను మరోసారి పరిశీలించి జిల్లా కలెక్టర్ చొరవతో లోతుగా విచారణకు సర్వం సిద్ధం అయినట్లు తెలిసింది. అదే జరిగితే తప్పుడు విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో అందలం ఎక్కిన ఆ ఉద్యోగులకు కటకటాలు తప్పవన్న సంకేతాలు స్పష్టంగా కనబడుతున్నాయి. ఏది ఏమైనా నకిలీ ఉద్యోగుల విషయంలో జిల్లా కలెక్టర్ స్పందించడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది.



ఆంధ్రకు సమానం కానీ కర్ణాటక షార్ట్ హ్యాండ్ కర్ణాటక సర్టిఫికెట్లు ( దొంగవి ) తెచ్చుకునీ ఇలా అడ్డదిడ్డంగా పదోన్నతులు పొందిన షేక్షావలి, అక్బర్ వలి, నాగభూషణ్ రెడ్డి లు.




మేజర్ న్యూస్ పక్కా ఆధారాలతో ప్రచురించిన వరుస కథనాలు



## ఘనంగా హాజరత్ షహామీర్ ఔలియా ఉరుసు మహోత్సవం

### ఉరుసు మహోత్సవానికి తరలివచ్చిన ప్రజలు

**తలుపుల, మేజర్‌న్యూస్ :** తలుపుల మండల కేంద్రంలో హాజరత్ షహామీర్ ఔలియా ఉరుసు మహోత్సవాలు రెండు రోజుల పాటు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం రాత్రి 22వ గంధం మహోత్సవం హాజరత్ సయ్యద్ షహామీర్ ఖాద్రీ సజ్జద్ నసీన్-ఆస్తానే షహామీర్ ఔలియా ఆధ్వర్యంతో అత్యంత వైభవంగా నిర్వహించారు.మొదటగా పీఠాధిపతి రాక సందర్భంగా



ముస్లిం సోదరులు, మత పెద్దలు వారికి ఘన స్వాగతం పలికారు.దర్గా నందు ప్రార్ధనలు నిర్వహించిన అనంతరం దర్గా నుంచి పుర వీధుల గుండా గంధం ఊరేగింపు నిర్వహించారు.ఈ ఊరేగింపుకార్యక్రమంలో పక్కీర్లు తమ మేళతాళాలు వేయిస్తూ.. ముందుకు సాగారు. ఈ ఉరుసు మహోత్సవాలకు కదిరి, ఆంధ్రా, కర్ణాటక రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. కుల మతాల కతీతంగా తరలివచ్చిన భక్తులు దర్గాలో ఫాతేహ(చదివింపులు) చేయించారు. వేలాది తరలివచ్చిన భక్తుల కోసం దర్గా కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం సైతం నిర్వహించడం జరిగింది. రెండు రోజుల పాటు జరిగే ఈ ఉరుసు మహోత్సవం ఎంతో భక్తిశ్రద్దలతో జరగనుంది. చిన్న, పెద్ద,కులమతాల కతీతంగా ఉరుసు మహోత్సవం కొనసాగింది.



## 'సూర్య' దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కదిరి ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, మేజర్‌న్యూస్ :** 2026 నూతన సంవత్సర నేటి దినపత్రిక క్యాలెండర్‌ను కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం నందు ఆవిష్కరించడం జరిగింది. మొదటగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో ఫారుక్ దుశ్శాలువ కప్పి, పూలమాల వేసి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యేకందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ నేటి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం అభినందనీయమన్నారు. 2026 సంవత్సరం 'సూర్య' పత్రికకు ఓ మైలురాయిగా నిలవాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే పత్రికా యాజమాన్యానికి, ఉమ్మడి జిల్లా బీఎం లక్ష్మినారాయణ, శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో ఇన్‌చార్జ్ ఫారుక్, పాత్రికేయులకు, సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు శివశంకర్, విజయ్, మాధవ్, నజీర్, మదన్, శ్రీరాములు, తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దుల క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల విశ్వాసమే పోలీసులకు నిజమైన బలం

### జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు ఎప్పుడు సమన్వయం కొనసాగించాలని, ప్రజల విశ్వాసమే పోలీసులకు నిజమైన బలమని పోలీసులకు శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సూచించారు.మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. తనిఖీ సందర్భంగా స్టేషన్‌లోని రిజిస్టర్లు, కేసు రికార్డులు, అలాగే పెండింగ్‌లో ఉన్న కేసుల స్థితి, దర్యాప్తు పురోగతిని స్టేషన్ అధికారుల నుంచి తెలుసుకున్నారు. నేరాల యొక్క పరిస్థితులను తెలుసుకున్నారు.అలాగే స్టేషన్ కు వచ్చే ప్రజలకు పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ వారి ఫిర్యాదులను సీరియ స్‌గా తీసుకొని, చిన్న విషయాన్నీ కూడా నిర్లక్ష్యం చేయకుండా తక్షణ స్పందన ఇవ్వాలని, బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని తెలిపారు. రాత్రి వేళల్లో గస్తీలు పెంచి చోరీల నివారణకు అడ్డుకట్ట వేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,పేకాట, మట్కా,గంజాయి వంటివి నిర్మూలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అవినీతి వంటి చర్యలకు ఏ మాత్రం తావు



ఇవ్వకూడదని, ఎవరి నిర్లక్ష్యం వల్ల ప్రజలకు ఇబ్బంది కలిగినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ ప్రాంగణం, లాకప్ గది, కంప్యూటర్ రూమ్, వాహన పార్కింగ్ స్థలం , పట్టు బడిన ద్విచక్ర వాహనాలు వంటి విభాగాలను కూడా పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు. ఎస్పీ వెంట నల్లమాడ సిఐ నరేందర్ రెడ్డి, ఎస్సై మల్లికార్జునరెడ్డి తో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు. **అమడగూరు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ**

అమడగూరు పోలీస్ స్టేషన్ ను మంగళవారం రాత్రి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో నమోదు అయిన కేసుల వివరాలు, రికార్డులు, పెండింగ్ కేసులు తదితర వివరాలను ఎస్ఐ సుమతిని అడిగి ఎస్పీ తెలుసుకోవడం జరిగింది. పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేసే బాధ్యతల పట్ల పోలీసులు తక్షణం చర్యలు చేపట్టి వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. మండలం కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఉండడం వల్ల కర్ణాటక మద్యం సరఫరాదా రులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సై ఎక్కువ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడిగా: ఎమ్మెస్ రాజు



**గుడిబండ మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా ఎన్నికైన మన మడకశిర ఎమ్మెల్యే టీటీడీ పాలక మండలి సభ్యులు ఎమ్మెస్ రాజు అన్న కి గుడిబండ మండలం తరపున స్థానిక ముఖ్య నాయకులు కార్యకర్తలు అధికారులు రైతులు ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నీలకంఠాపురం శాంత జయరామ్ కంటి ఆసుపత్రిలో కంటి ఆపరేషన్లు ప్రారంభం..

### ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ నవీన్.

**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండలం నీలకంఠాపురం గ్రామంలో మాజీ పార్లమెంట్ సభ్యులు స్వతంత్ర పోరాట సమరయోధులు శ్రీరామరెడ్డి, కుటుంబ సభ్యులచే ఇటీవల ప్రారంభించిన ఎల్వి ప్రసాద్



నేత్ర వైద్య విజ్ఞాన సంస్థకు చెందిన డాక్టర్ శాంతా జయరామ్ కంటి ఆసుపత్రిలో కంటి ఆపరేషన్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా అడ్మినిస్ట్రేటర్, నవీన్ మాట్లాడుతూ కంటి ఆపరేషన్లలో భాగంగా షుగర్ వ్యాధి కలవారికి ప్రత్యేక కంటి పరీక్షలు, అన్ని వయసుల వారికి సంపూర్ణ కంటి పరీక్షలు నల్ల గుడ్డు వ్యాధి చికిత్స ఫెకో పద్ధతి ద్వారా శుక్లాం శాస్త్ర చికిత్స, పిల్లలకు ప్రత్యేక కంటి పరీక్షలు రెటినా లేజర్ ఇంజక్షన్లు, పొడిబారిన కళ్ళ చికిత్సకు పూర్తి వైద్య చికిత్సలు అందిస్తామని ఇలాంటి సౌకర్యాలను మడకశిర నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నవీన్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటర్ నవీన్ తో పాటు ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ డాక్టర్ శాంతా జయరామ్ కంటి ఆసుపత్రి డాక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన దండు శ్రీనివాసులు



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం తరిమెల గ్రామానికి చెందిన ఉబ్బు నాగలక్ష్మి అకస్మికంగా మృతి చెందడం జరిగింది. వివరాలోకి వస్తే తరిమెల ఎస్సీ కాలనీకి చెందిన ఉబ్బు గంపయ్య పిన్నమ్మ నాగలక్ష్మి అకస్మికంగా మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న శింగనమల మార్కెట్ యార్డు చైర్మన్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు నాగలక్ష్మి మృతదేహానికి పూలమాలలు వేసి నివాలర్పించారు.మృతురాలి కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా దండు శ్రీనివాసులు మాట్లాడుతూ టిడిపి కార్యకర్తల కుటుంబాల తో పాటు నిరుపేదల కుటుంబాలకు అండగా నిలుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తరిమెల మహేష్, సంజీవరాయుడు, డీలర్ చెన్నప్ప,దండు రామదాసు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి ,అంగడి రాము,మిడతల రామకృష్ణ, సోమప్ప,గ్రామ కమిటీ అధ్యక్షులు కుమార్,సురేష్, గంపయ్య, ఉపసర్పంచ్ పుల్లయ్య,రాగుల పుల్లయ్య, ఆజాద్, నజీర్,గంట్ల నరసింహులు, పెద్ద పుల్లయ్య,కత్తి నారాయణస్వామి, నల్లప్ప పాల్గొన్నారు.

## గుట్టుచప్పుడు కాకుండా విలువైన కలప మార్కెట్‌కు తరలింపు

### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని చెట్ల నరికివేత



**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిన నేపథ్యంలో ఆసుపత్రి పరిధిలోని చెట్లను ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా తొలగించారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా గతంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మెడికల్ కళాశాలకు సంబంధించిన పీజీ హాస్టల్ సమీపంలో భారీ ఎత్తున ఏపుగా పెరిగిన చెట్లను ఆసుపత్రి వర్గాలు నిర్దాక్షిణ్యంగా వాటిని ఎలాంటి అనుమతులు లేకుండా తొలగించారనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఇలాంటి వ్యవహారాలు రోజురోజుకూ చోటు చేసుకుంటున్న ఉన్నతాధికారులు మాత్రం నోరు మెదపకుండా ఉంటున్నారు. ఓవైపు చెట్లను నాటాలని సస్య పరిరక్షణ అందరి బాధ్యత అంటూ ప్రతిజ్ఞలు చేస్తున్న అధికార యంత్రాంగం ఇలా ఇష్టానుసారంగా చెట్లను కొట్టివేయడం పై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రజల ప్రాణాల రక్షణ కోసం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చెట్లను అతిదారునంగా నరికి వేయడం పై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.

## జిల్లా అధ్యక్షుడిగా కాలవ శ్రీనివాసులు ఎన్నికైనందుకు అభినందనలు



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఎంపికైనందుకు తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది బిఎస్ కృష్ణారెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళవారం మాట్లాడుతూ.. కాల్వ శ్రీనివాసులు గత ఎన్నో సంవత్సరాల నుంచి తెలుగుదేశం పార్టీ కోసం ఎంత కృషి చేశారని,ఆ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కష్టపడ్డాడని తెలిపారు. ఆయన చేసినటువంటి అభివృద్ధి పనులు, సేవలను గుర్తించి అధిష్టానం ఆయనకు జిల్లా అధ్యక్షుడిగా పట్టం కట్టిందని పేర్కొన్నారు. ఆయన ఇలాగే అంచలంచలగా ఎదగాలని, పార్టీ కోసం మరింత కృషి చేయాలని కోరుతున్నట్లు తెలిపారు.

## జాతీయ స్థాయి డాన్స్ పోటీలకు 13 మంది వికాస్ విద్యార్థులు ఎంపిక



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :**జాతీయ స్థాయి డాన్స్ పోటీలకు స్థానిక శ్రీ వికాస్ పాఠశాల విద్యార్థులు 13 మంది ఎంపిక య్యారు. రాష్ట్ర స్థాయి పోటీలు ఆదివారము. ఆర్.డి.టి. స్టేడియంలో జరిగిన వెస్ట్రన్, జానపద విభాగాలలో శ్రీ వికాస్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి, ద్వితీయ, తృతీయ స్థానంతో పాటు మెడల్స్, మెమొంటోలు సాధించినందుకు జిల్లా విద్యాశాఖాధికారి ప్రసాద్ బాబు, వైష్ణవి, జ్ఞాన సంహిత రెడ్డి, కార్తీక, హేమల్ సాయి, కుష శ్రీ, సల్మా అంజుమ్,సుహానా, షణ్ముఖ ప్రియ, ధనుశ్య, గ్రీష్మ, అబ్దుల్ రెహాన్, ప్రియాంక, హేమలతలను అభినందించారు. కార్యక్రమం లో ప్రైవేట్ పాఠశాలల రాష్ట్ర చీఫ్ కో ఆర్డినేటర్ కుసుమ పుల్లారెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ జలీల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ధర్మవరం ఖ్యాతిని దేశమంతా చూసేలా చేశారు

**తోలుబొమ్మల కళాకారిణి డి.శివమ్మకు పరిటాల సునీత, శ్రీరామ్ అభినందనలు**

**-రాష్ట్రపతి చేతుల మీదుగా "శిల్పగురు" అవార్డును అందుకున్న శివమ్మ**

**- శివమ్మను సత్కరించిన పరిటాల సునీత, శ్రీరామ్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : తోలుబొమ్మల కళాకారిణి డి.శివమ్మ ధర్మవరం ఖ్యాతిని దేశమంతా తెలుసుకునేలా చేశారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం మండలం, నిమ్మలకుంట గ్రామానికి చెందిన తోలుబొమ్మల కళాకారిణి డి.శివమ్మ ప్రఖ్యాత జాతీయ"శిల్పగురు" అవార్డును అందుకున్నారు. 2025, డిసెంబర్ 9వ తేదీన న్యూఢిల్లీ లోని, విజ్ఞాన్ భవన్ లో జరిగిన హస్తకళల జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో శివమ్మ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. ఈ నేపథ్యంలో పరిటాల శ్రీరామ్, పరిటాల సునీత అనంతపురం క్యాంప్ కార్యాలయంలో శివమ్మని సత్క రించారు. స్థానిక నాయకులతో కలిసి శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోలు బొమ్మలాట అన్నది మన సంస్కృ తిలో ఒక భాగం అన్నారు. అయితే కాలక్ర మంలో ఈ కళ అంతరించిపోయే ప్రమాదంలో పడిందన్నారు. ఇలాంటి సమయం లో నిమ్మల కుంట వాసులు ఈ కళను మళ్లీ బ్రతికించి ప్రాణం పోశారన్నారు. వంశపారంపర్యంగా దీనిని ఆదా య వనరుగా చూడకుండా వారు కొనసాగించడం అభినందనీ యమన్నారు. ఇప్పటికే తోలుబొమ్మలాటకు జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చారన్నారు. ఇప్పుడు శివమ్మ ప్రతిష్టాత్మకమైన శిల్ప గురు అవార్డు అందుకోవడం ధర్మవరం ప్రాంతానికి గర్వకారణంగా ఉందన్నారు.. ఈ కార్యక్ర మంలో శివమ్మ కుమారుడు దళవాయి కుల్లయప్ప, మేకల రామాంజనేయులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం



చెన్నేకొత్తపల్లి:( మేజర్ న్యూస్) మండలంలోని మేడాపురం గ్రామంలో అయ్యప్ప స్వామి గ్రామోత్సవం ఘనంగా జరిగింది. సోమవారం ఉదయాన్నే స్వామివారికి ప్రత్యేక అలంకరణతో పూజా కార్యక్రమాలు తీర్థ ప్రసాదాలు వితరణ గావించారు. మధ్యాహ్నం భక్తులకు అన్న సమారాధన చేశారు.అనంతరం రాత్రి అయ్యప్ప స్వామిని ప్రత్యేక రతంలో ఊరేగింపు చేశారు. గ్రామ పురవీధుల గుండా అయ్యప్ప మాలధార స్వాములు భజనలు చేస్తూ పాటలు పాడుతూ నృత్యాలు చేసుకుంటూ స్వామివారి ఊరేగింపు రథం ముందుకు సాగింది అర్ధరాత్రి వరకు గ్రామ వీధులలో అయ్యప్ప స్వామిని ఊరేగింపు చేశారు ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయ కార్పురాదులను సమర్పించారు ఈ సందర్భంగా భక్తులకు ప్రసాదాలు పంచిపెట్టారు దాదాపు 100 మందికి పైగా అయ్యప్ప మాలదారులు కార్యక్రమంలో పాల్గొని ఉత్సవంలో పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయిలో అంగన్వాడీ వర్కర్లే ప్రభుత్వ బలం

**హరీష్ బాబు**

**- 5జి మొబైల్ ఫోన్లు ప్రమోషన్ పత్రాలు అంగన్వాడీలకు అందజేత**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో అంగన్వాడీ వర్కర్లకు 5జి మొబైల్ ఫోన్లను పంపిణీ, అలాగే మినీ అంగన్వాడీ వర్కర్లకు మెయిన్ అంగన్వాడీ వర్కర్లుగా లభించిన ప్రమోషన్ పత్రాలు అందించే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పాల్గొని స్వయంగా అంగన్వాడీ వర్కర్లకు 5జి మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. అలాగే మినీ అంగన్వాడీ వర్కర్లకు మెయిన్ అంగన్వాడీ వర్కర్లుగా లభించిన ప్రమోషన్ పత్రాలను ఆయన తమ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, అంగన్వాడీ వర్కర్లు గ్రామీణ స్థాయిలో ప్రభుత్వానికి కీలకమైన సేవలను అందిస్తున్నారని, వారి కృషి వల్లే మహిళా%–%శిశు సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు చేరుతున్నాయని అన్నారు. ఇప్పటివరకు పనిచేస్తున్న మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా అప్గ్రేడ్ చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు సేవలందిస్తున్న మినీ అంగన్వాడీ వర్కర్లకు మెయిన్ అంగన్వాడీ వర్కర్లుగా ప్రమోషన్లు కల్పించడం ద్వారా వారి సేవలకు తగిన గుర్తింపు లభించిందని హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మీ, బిజెపి నాయకులు పోతుకుంట అంగజాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఉలవలు పంపిణీ

**సింగిల్ విండో అధ్యక్షులు ముత్యాలన్న..**



రామగిరి మేజర్ న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని రామగిరి మండలం సింగిల్ విండో అధ్యక్షుడు ముత్యాలన్న పేర్కొన్నారు.మంగళవారం రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం ఎంసీ పల్లి పంచాయతీ గరిమేకలపల్లి గ్రామంలో రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎల్ నారాయణ చౌదరి ఆదేశములతో ప్రభుత్వం రైతులకు సబ్సిడీ కింద ఇచ్చే ఉలవలను గరిమేకలపల్లి సచివాలయ సిబ్బందితో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ తెలుగుదేశం నాయకులు పి.సత్యనారాయణ, కేఆర్ ఆదిశేషులు ,డీలర్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## తలారి గౌతమి సోముశేఖర్‌ను సన్మానించిన ముదిగల్లు గ్రామస్తులు.

కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:– మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ చైర్మన్ గా ఎన్నికైన తలారి గౌతమి సోముశేఖర్ ముదిగల్లు గ్రామానికి చెందిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,4వ వార్డ్ ఇంచార్జ్ ఊటంకి రామాంజనేయులు, తెలుగు యువత నాయకులు గౌని మంజునాథ్ రెడ్డి, డీలర్ రాజశేఖర్, డీలర్ వెంకటేశులు, రామాంజి,రాజశేఖర్, ఎర్ర స్వామి, తార కేసు, రాజశేఖర్,శ్రీకాంత్, మల్లేష్, వేణు, మారుతి, వన్నూరు స్వామి, వెంకటేష్ లు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం గ్రామంలోని పలు సమస్యలను చైర్ పర్సన్ దృష్టికి తీసుకొచ్చారు. సమస్యల్ని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



## స్కేటింగ్ పోటీలలో సత్తా చాటిన విద్యార్థి



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్** మండల పరిధిలోని నైరా ఏరుడైట్ పాఠశాల విద్యార్థి గౌరీశంకర్ ఈనెల 14 తేదీన విశాఖపట్నం లో జరిగిన మొదటి ఎండురెన్స్ ఓపెన్ స్టేట్ లెవెల్ స్కేటింగ్ చాంపియన్షిప్‌లో ఒన్ మినిట్ రేస్ లో సిల్వర్ మెడల్ సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ శ్వేత మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా పాఠశాలలో విద్య తో పాటు క్రీడలకు కూడా అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని దీంతో గౌరీ శంకర్ స్కేటింగ్ పోటీలలో 20 సెకండ్స్ రేస్ లో బ్రోంజ్ మెడల్ సైతం సాధించడం జరిగింది అన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థి గౌరీ శంకర్ ను పాఠశాల యాజమాన్యం విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేష్, భార్గవ్, ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరు లు పాల్గొన్నారు.క్రీడారంగంలో అతడు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, రాబోయే పోటీల్లో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించాలని విద్యార్థికి సూచించారు.

## గర్భవతులకు అన్నదానం



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్య పరీక్షలకు వచ్చిన గర్భవతులకు శ్రీ సత్య సాయి ట్రస్ట్ సభ్యులు పౌష్టికాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ సోమశేఖర్, ఓబులేసు, రవి శేఖర్ రెడ్డి, చంద్రమోహన్, లక్ష్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ




గోరంట్ల, మేజర్ న్యూస్ : విద్యార్థుల బంగారు భవిష్యత్ కు పునాది వేసేది పదవి తరగతి అని వారి భవిష్యత్ బాగుండాలన్న లక్ష్యంతో గోరంట్ల మండలం మాజీ ఎంపీపీ శ్రీమతి నిమ్మల విద్యాధరిణి గోరంట్ల మండలంలోని అన్నిప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు 10వ తరగతి స్టడీ మెటీరియల్ అందజేయాలని



భావించారు. అందులో భాగంగా గోరంట్ల మండలం గోరంట్ల బాలుర పులేరు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా నిమ్మల విద్యాధరణి మాట్లాడుతూ మీరు బాగా చదువుకొని స్కూల్ కి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరుకుంటున్నాను. కార్యక్రమం అనంతరం నిమ్మల విద్యాధరణి ఉపాధ్యా యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమలలో ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యా యులు ఈశ్వర్, ప్రసాద్, గోపాల్, ఉపాధ్యాయ సంఘ నాయకులు మురళి, నగేష్, చాంద్ భాషా, కృష్ణమూర్తితో పాటు తెలుగుదేశం నాయకులు వృషభ దేవుడు, నరేష్, చంద్ బాషా, నరసింహులు, స్కూల్ చైర్మన్ నరసింహ, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో నూతన రోడ్లు

**రూ.8లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ**



గోరంట్ల, మేజర్ న్యూస్ : మండలం పరిధిలోని ఎగువ గంగంపల్లి పంచాయతీ పరిధిలోని దిగువ గంగంపల్లి మరియు దిగువ గంగంపల్లి తాండా గ్రామాలలో ఉపాధి పథకం క్రింద రూ.8లక్షల రూపాయల నిధులతో సిమెంట్ రోడ్ల నిర్మాణం కొరకు భూమి పూజ కార్యక్రమంను టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, టీడీపీ మండల నాయకులు, కాంట్రాక్టర్ నిమ్మల శ్రీధర్, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి డైరెక్టర్ సోమశేఖర్, మాజీ సర్పంచ్ నరేష్ తదితరులు నిర్వహించారు. నాణ్యతగా రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు వాడుకలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రుద్ర, డైరెక్టర్ దేవాంగం శ్రీనివాసులు, ప్రతాప్ నాయుడు, మరియు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# డప్పు కళాకారుల న్యాయమైన సమస్యలను తీర్చాలి



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** సత్య సాయి జిల్లాలో డప్పు కళాకారుల న్యాయమైన డిమాండ్లను తీర్చాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ బాబు పేర్కొన్నారు.పుట్టపర్తి డప్పు కళాకారుల సంఘం కెవిపిఎస్ ఆధ్వర్యంలో డప్పు కళాకారుల రెండవ మహాసభను పుట్టపర్తి సాదిమహాల్లో 2వ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ బాబు మాట్లాడుతూ ప్రతి డప్పు కళాకారులకు కూటమి ప్రభుత్వం ఆన్లైన్ నమోదుకు ఆదేశాలు ఇవ్వాలని , కళాకారులకు నైపుణ్య శిక్షణ తరగతులు రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించి, గుర్తింపు కార్డులు ఇవ్వాలని , కళాకారులకు మూడు సెంట్లు ఇంటి స్థలంతో పాటు పక్కా ఇల్లు నిర్మించి , కుటుంబానికి మూడు ఎకరాలు ప్రభుత్వ భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఇస్తున్న డప్పు కళాకారుల పెన్షన్ ను 7000 రూపాయలకు పెంచాలని వీటి సాధన ఉద్యమాలు నిర్వహణ కోసం డప్పు కళాకారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగిందని అధ్యక్షులుగా తలమర్ల రామాంజినేయులు, ప్రధాన కార్యదర్శిగా హనుమయ్య , ఉపాధ్యక్షులు వెంకట రాముడు, నరసింహులు , బాబయ్య , సహాయ కార్యదర్సులు బాలు , రామచంద్ర, వారితోపాటు 25 మందితో కమిటీ ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్ష కార్యదర్శులు తలమర్ల,రామాంజినేయులు హనుమయ్య మాట్లాడుతూ రాష్ట్ర జిల్లా నాయకత్వం నూతన కమిటీ ఎన్నికకు సహకరించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ రాబోవు కాలంలో సంఘం నియమ నిబంధనలకు లోబడి డప్పు కళాకారుల సంక్షేమ అభివృద్ధితో పాటు కళాకారుల సంఘటిత చైతన్యం కోసం పోరాడుతామని తెలియజేశారు.

# భూ సమస్యల పై రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేయాలి: బహుజన శివరామకృష్ణ



గుడిబండ మేజర్ న్యూస్: గుడిబండ మండలం లో రెవిన్యూ కార్యాలయం లో భూ సమస్యల పైన ఎస్ రాయపురం తిమ్మలాపురం గుడిబండ మండలం లో పంచాయతీ లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు మండల రెవెన్యూ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న బాధితురాలకు తక్షణమే సమస్యను పరిష్కరించలని బహుజన హైకోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ మండల రెవెన్యూ ఆఫీసర్ శ్రీధర్ మాట్లాడుతూ భూ సమస్యల చర్చించి బాధితురాతో ముఖాముఖి భూ సమస్య బాధితురాలకు న్యాయం చేయాలని సూచించారు.

## పిల్లల సంరక్షణ సెలవులలో
# వయో పరిమితి ఎత్తివేత



**కదిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం లో పనిచేసే మహిళా ఉద్యోగులకు తమ సర్వీసులో 18 ఏళ్ళ లోపు పిల్లల సంరక్షణకై 180 రోజుల చైల్డ్ కేర్ లీవులు వేతనం తోకుడుకున్న విధంగా వాడుకునే సదుపాయం ఉండేది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దీపావళి సందర్భంగా మహిళ ఉద్యోగుల పిల్లల వయస్సును 18 సంవత్సరాలు రద్దు చేసి, తమ సర్వీసులో పదవీ విరమణ వరకు వాడుకునే విధముగా జివో ఇస్తానని పేర్కొన్నారన్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుండి జి.వో నెం 70 మేరకు మహిళ ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవుల విషయంలో వయోపరిమితి ఎత్తి వేస్తున్నట్టుగా తెలిపినందు లకు నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరి మోహన్ హర్షం వ్యక్తం చేశారు.ఇందుకు కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షుడు వై.శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి పి.వి. రమణారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కదిరి డిపోలో 52 మంది మహిళలకు లబ్ది హరి మోహన్ తెలిపారు. ఈ మేరకు ఎన్.వి.రమణ, బైరిశెట్టి, ధరణి, వహిదా, లక్ష్మీ నరసమ్మ, నాగమణి, కన్యాకుమారి, రాధమ్మ, జయలక్ష్మీ తదితరుల ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

## పంచాయతీ విభజనపై
# గంజివారిపల్లి గ్రామ సభ



**తలుపుల, మేజర్ న్యూస్ :** మండలంలోని గంజివారిపల్లి గ్రామంలో వేపమాని పేట గ్రామ పంచాయతీ విభజన కు మంగళవారం గ్రామ సభకు పలువురు గ్రామస్తులు హాజరై తమ ఆమో దాన్ని తెలిపారు. గ్రామ సభకు గ్రామ వార్డు సభ్యులు సంజీవ్, నాగలక్ష్మి సభ అధ్యక్షతన వహించగా ఎంపీడీ వో నసీమ గ్రామ పంచాయతీ కార్యదర్శి అధికారులు పాల్గొన్నారు. గ్రామ సభలో గంజివారిపల్లి, గంజివారిపల్లి ఎస్సీ కాలనీ, బోయపల్లి, గుర్రం గుండ్లపల్లి, కొత్తపూలవాండ్లపల్లి, కొత్తపూలవాండ్లపల్లి ఎస్సీ కాలనీ గ్రామస్తులు హాజరై గ్రామ విభజనకు తమ ఆమోదాన్ని తెలిపారు. ఎంపీడీవో నసీమా గ్రామసభ ప్రక్రియను వివరించారు. గ్రామ పంచాయతీ విభజన ఏ గ్రామస్తులయితే కోరుకుంటారో గ్రామసభ నిర్వహిస్తున్నామని గ్రామ సభలో ప్రజలు తమ అభిప్రాయాలు స్వచ్ఛందంగా అనుకూలంగా, వ్యతిరేకంగానూ తెలియ చెప్పవచ్చని అన్నారు. ఈ సంద ర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ వేపమనిపేట పంచాయతీ కేంద్రానికి వెళ్లాలంటే గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆటోలు బస్సులు సమయానికి ఉండవని ప్రతి చిన్న విషయానికి సచివాలయానికి వెళ్లాలంటే తమ గ్రామాల నుంచి సచివాలయానికి వెళ్లాలంటే సుమారు 20, 25 కిలోమీటర్ల దూరం ఉంటుందని తమ గ్రామ పంచాయతీని విభజించి గంజివారిపల్లి ని నూతనముగా గ్రామపంచాయతీ ఏర్పాటు చేయలన్నారు. ప్రజల అభిప్రాయాలను గ్రామ సభ తీర్మానం జిల్లా ఉన్నతాధికారులకు పంపుతామని ఎంపీడీవో నసీమ పేర్కొన్నారు.తలుపుల ఎస్సై నరసింహుడు తన సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

# సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు.

**- హర్షం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు.**



**మడకశిర, మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మడకశిర ముద్దుబిడ్డ ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు ఎమ్మెస్ రాజును మంగళవా రం సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా పార్టీ అధిష్టానం నియమించడంతో నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఈ సందర్భంగా తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆకాంక్షించారు.

# వాహన రాకపోకల దారి మళ్లింపు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** స్థానిక కదిరి రైల్వే గేట్ వద్ద చేపట్టిన నవీకరణ పనులు, ట్రాక్ పటిష్ట త, మరమ్మత్తుల కారణంగా రెండు రోజుల పాటు వాహనాల రాకపోకలను దారి మళ్లించినట్లు రైల్వే, పోలీసు అధికారులు తెలిపారు. కదిరి వైపు నుండి అనంతపురం వైపు, అనంతపురం వైపు నుండి కదిరి వైపు వెళ్లే వాహనాలు గతంలో ముదిగుబ్బలోని ప్రధాన రహదారి గుండా రైల్వే గేటు మీదుగా రాకపోకలు సాగించేవి.మంగళవారం, బుధవారం రెండు రోజుల పాటు రైల్వే గేట్ వద్ద చేపట్టిన పనుల కారణంగా స్థానిక ప్రధాన రహదారిలో వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలుపుదల చేసి, స్థానిక బస్టాండ్ వద్ద నుండి దొరికిల్లు రహదారి మీదుగా బైపాస్ దారిలోకి మార్చడం జరిగిందన్నారు. గురువారం నుండి యధావిధిగా వాహనాల రాకపోకలను ప్రధాన రహదారిలో చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రయాణికులు, వాహనదారులు సహకరించాలని కోరారు.

## రబి సీజన్ పంటలకు
# యూరియా పంపిణీకి ప్రణాళికలు సిద్ధం

**-డీలర్లు ఎవరైనా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు**
**-రైతులు ఎమ్మార్పీ ధరనే చెల్లించి యూరియాను కొనుగోలు చేయాలి**
**- జిల్లా వ్యవసాయ అధికారి యూ. ఉమామహేశ్వరమ్మ**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలో ఈ ఏడాది రబి సీజన్ లో రైతులు సాగుచేసిన అన్ని పంటలకు అవసరమైన 27,232 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీకి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారిని యూ. ఉమామహేశ్వరమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రైతులకు యూరియా కొరత లేకుండా కో-ఆపరేటివ్ సొసైటీ, ఆర్ఎస్కేలు, మార్క్ఫెడ్, రిటైల్, హెూల్ సేల్, కంపెనీ గోదాములలో ఎరువులను అందు బాటులో ఉంచామని ఆమె తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు ఎలాంటి ఎరువుల కొరత లేదని, విదేశాల నుండి యురియా దిగుమతి రానుందని, ఎలాంటి కొరత ఉండదని తెలిపారు. నూతనంగా రూపొందించబడిన నానో యూరియా , నానో డీఏ ఎరువులు కూడా అందుబాటులో ఉన్నాయని, సాంప్రదాయ ఎరువులకు ప్రత్యామ్నాయంగా వంద శాతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. జిల్లాలో రైతు సోదరులు ఎరువులు, యూరియా కొనుగోలు సమయంలో బస్తాపై ముద్రించిన ఎమ్మార్పీ ధరలను చూసి కొనుగోలు చేయాలని, కొనుగోలు సమయంలో రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని తెలియజేశారు. డీలర్లు ఎవరైనా నిబంధనలు నుంచి ఎరువులను కృత్తిమ కొరత సృష్టించిన, ఎరువులు మళ్లింపు చేసిన, అధిక ధరలకు విక్రయించిన, ఎరువుల దుకాణ లైసెన్స్ రద్దుచేసి, ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆమె హెచ్చరించారు.

## తాడిమర్రి మండల కేంద్రంలో
# పరిటాల సునీతకు ఘన స్వాగతం

**తెదేపా నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ ముచ్చట**



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో తెదేపా శ్రేణులు పరిటాల సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రానికి చేరుకుని పరిటాల సునీతకు ఘన స్వాగతం పలికారు. రాప్తాడుకు మురళి కుమార్తెల కేశఖండన మహోత్సవానికి హాజరయ్యేందుకు వెళ్తున్న సందర్భంగా పరిటాల సునీతను నాయకులు కలసి శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పరిటాల సునీత పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అక్కడే తెదేపా నాయకులు, కార్యకర్తలతో కొద్దిసేపు ముచ్చటించి, వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి కీలకమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ముంటిమడుగు వినోద్ కుమార్, గణేష్, కుల్లాయి రెడ్డి, దాసరి నగేష్, శివంపల్లి కాంత్ రెడ్డి, మురళి, రాజు, షెక్షవలి తదితరులు పాల్గొన్నారు. పరిటాల సునీతను కలిసినందుకు నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులోనూ పార్టీకి అండగా నిలుస్తామని తెలిపారు.

## విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలల్లో
# ఆధార్ క్యాంపులు : ఎంఈఓ రమణప్ప



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు 15 సంవత్సరాలు ఒక చిన్నారుల ఆధార్ కార్డుల అప్గ్రేడ్, మార్పులు చేర్పుల నిమిత్తం పాఠశాలల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ రమణప్ప తెలిపారు. ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు, 22 నుంచి 24వ తేదీ వరకు ఈ ప్రత్యేక క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆధార్ అప్డేట్ తో పాటు ఆధారం నమోదైన వివరాలలో ఎటువంటి దోషాలు ఉన్నా, మార్పులు చేర్పులు చేయాల్సి ఉన్న సరిదిద్దడం జరుగుతుందన్నారు. పుట్టిన తేదీ, చిన్నారి, తల్లిదండ్రుల పేరు, గ్రామం పేరు , నమోదులో వ్యత్యాసాలు ఉన్న రికార్డుల మేరకు వాటిని సరిదిద్దడం జరుగుతుందన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో సచివాలయ సిబ్బంది తిరుపతమ్మ, హేమలత పాల్గొన్నారు.




# కదిరిదేవరపల్లి నుండి తిరుపతి వెళ్ళు 57406 ప్యాసింజర్ రైలు ఒక్కరోజు రద్దు

**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** కదిరిదేవరపల్లి నుండి తిరుపతి వెళ్ళు రైలు గుంతకల్ వరకు పాక్షికంగా రద్దు చేయబడినది. రాయదుర్గం సోమలాపురం మధ్యన కొత్తగా రైల్వే స్టేషన్ నిర్మాణం కొరకై బుధవారం ఒక్కరోజు పాక్షికంగా కదిరిదేవరపల్లి నుండి గుంతకల్ వరకు ప్యాసింజర్ రైలు రద్దు చేస్తున్నట్టు స్టేషన్ మాస్టర్ తెలియజేశారు. కావున ప్రజలు గుంతకల్ లేదా అనంతపురం నుండైనా ట్రైన్ ఎక్కవచ్చని తెలియజేశారు.

# ప్రజల సమస్యలపై న్యాయబద్ధంగా విచారణ చేపట్టాలి

**ప్రజలతో పోలీసులు మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి**
**కళ్యాణదుర్గం డిఎస్పీ రవిబాబు బృందం బేస్**
**సుడిగాలి పర్యటన చేసిన జిల్లా ఎస్పీ జగదీష్**





కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : డివిజనల్ పరిధిలోని ప్రజా సమస్యలను న్యాయబద్ధంగా విచారణ చేపట్టి, ప్రజలకు న్యాయం చేసే విధంగా పోలీస్ వ్యవస్థ పనిచేయాలని జిల్లా ఎస్పీ జగదీష్ సూచించారు. కళ్యాణదుర్గం డివిజనల్ పరిధిలోని, రాయదుర్గం, డి హీరేహాళ్, కళ్యాణదుర్గం రూరల్ పోలీస్ స్టేషన్, డీఎస్పీ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ విధి నిర్వహణలో పోలీసులు నిబద్ధత క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని డీఎస్పీ రవిబాబు బృందానికి ఎస్పీ తెలిపారు. పోలీస్ స్టేషనులకు సమస్యలతో ప్రజలు వస్తే మర్యాదపూర్వకంగా వ్యవహరించి, పోలీస్ వ్యవస్థ పై గట్టి విశ్వాసం పెంపొందించేలా పోలీసులు పనిచేయాలని సూచించారు. నేరాలు నియంత్రణ, రౌడీ షీటర్లు, అనుమానితులపై నిరంతరనిగా నిఘాను పోలీసులు కొనసాగించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని శాంతి భద్రత పరిరక్షణకు, కమ్యూనిటీ పోలీసింగ్ ను బలోపేతం చేయాలన్నారు. గ్రామస్థాయిలోని అసాంఘిక కార్యకలాపాలు కట్టిడి, అప్రమత్తత, బాల్యవివాహాలు, మహిళా భద్రత, శక్తి యాప్ ప్రయోజనాలు తదితర కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు డీఎస్పీ రవిబాబు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు, ఎలాంటి అవకాశం ఇవ్వకుండా, పోలీసులు నిఘాతో వ్యవహరించాలని, చట్ట వ్యతిరేకత కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ జగదీష్ స్పష్టం చేశారు. కళ్యాణదుర్గం డివిజన్ పరిధిలోని ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను సకాలంలో కేసు నమోదు చేసి, న్యాయబద్ధంగా విచారణ చేపట్టాలని, పోలీస్ వ్యవస్థను నమ్ముకున్న ప్రజలకు న్యాయం జరిగేందుకు పోలీసులు కృషి చేయాలన్నారు. మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలకు సంబంధించిన కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశించారు. కళ్యాణదుర్గం డివిజన్ డీఎస్పీ రవిబాబు ఆధ్వర్యంలో కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, జిల్లాలో ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను పరిష్కరించే విషయంలో కళ్యాణదుర్గం డివిజన్ బేస్ అని డీఎస్పీ రవిబాబు బృందాన్ని జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ జగదీష్ ప్రశంశాలు కురిపించారు. అనంతరం జిల్లా ఎస్పీ జగదీష్ కు రూరల్ పోలీస్ స్టేషన్లోని ప్రజల నుండి పలు ఫిర్యాదులను స్వయాన ఎస్పీ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవి బాబు, సిఐలు, హరినాథ్, నీలకంటేశ్వర, గణేష్, ఎస్సైలు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## రైతు ఉత్పత్తులను
# మార్కెటింగ్ చేయాలి

**- జిల్లా వ్యవసాయ అధికారి యూ. ఉమామహేశ్వరమ్మ**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలో రైతులు పండించిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేయాలని జిల్లాలోని ఉత్పత్తి దారుల సంఘం ప్రతినిధులు, ట్రేడర్స్, స్టార్ట్ ప్ కంపెనీలను జిల్లా వ్యవసాయ అధికారి యూ. ఉమహేశ్వరమ్మ, జిల్లా ఉద్యాన అధికారి ఉమాదేవి సూచించారు. మంగళవారం జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ అధికారి అధ్యక్షతన ఎఫ్ పిఓ ( రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధులు, అనంతపురం జిల్లాలో ఉన్నటువంటి ట్రేడర్స్, ఆరు స్టార్ట్ అప్ కంపెనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గత నెలలో జిల్లా కలెక్టర్ నిర్వహించిన ఎఫ్ పి ఓ ఓ సమావేశంలో రైతు ఉత్పత్తిదారులు పండించిన ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పనపై ఆదేశించారని, ఈ ఆదేశాలను జిల్లాలోని రైతు ఉత్పత్తి దారుల సంఘం ప్రతినిధులు, ట్రేడర్స్, స్టార్ట్ అప్ కంపెనీల ప్రతినిధులు అమలు చేయాలని సూచించారు. ఇందులో ఎఫ్ పి ఓ గ్రూప్ ప్రతినిధులు తమ ఉత్పత్తుల గురించి తెలియజేసి, ఉత్పత్తులని బ్రాండింగ్ , వ్యాల్యూ అడిషన్ గురించి కూడా వివరించడం వివరించారు. హోల్ సెల్ డీలర్లు కొనుగోలు చేసిన ఉత్పత్తులను తెలియజేశారు. స్టార్ట్ అప్ కంపెనీని సంబంధించి ఆర్గానిక్ ప్రొడక్ట్స్, మిల్లెట్ ఆధారిత ఉత్పత్తులను తయారీ , పుట్టగొడుగులు పెంపక వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన
# సేవలు అందించండి

**ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి**
**ఆర్థోవిభాగం వైద్యులను ప్రత్యేకంగా అభినందించిన ఆసుపత్రి సూపరింటెండెంట్**
**ఆర్తో విభాగం అన్ని విభాగాలలోను ముందంజలో ఉంది**



అనంతపురం, మేజర్ న్యూస్, రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించడంలో ఆర్తో విభాగం అన్ని విభాగాలలోను ముందంజలో ఉందని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి కితాబు నిచ్చారు. ఇటీవల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ గా డాక్టర్ మల్లీశ్వరి బాధ్యతలను స్వీకరించిన నేపథ్యంలో మంగళవారం ఆర్థో విభాగం వైద్య బృందం ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్థోవిభాగం వైద్య విభాగ అధిపతి డాక్టర్ ఆత్మారాం నేతృత్వంలో వారు ఆమెను కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్చం అందించి ప్రత్యేకంగా శు భాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఆర్థోవిభాగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని ఆమె వారి సేవలను కొనియాడారు. ఇదేవిధంగా రోగులకు మరింత సేవలను అందించి అత్యుత్తమంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఖ్యాతిని పెంచాలని ఆమె పిలుపునిచ్చారు. అందరి సహకారంతో ఆసుపత్రిని ముందంజ లో నిలిపేందుకు మీ సహకారం ఎంతో అవసరమని తెలియజేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఆర్తో విభాగానికి తన వంతు సహకారాన్ని ఎప్పుడు అందిస్తానని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో రోగులకు సేవలను అందించడమే కాకుండ ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన శస్త్ర చికిత్సలను చేసిన గొప్ప గుర్తింపును సాధించుకున్నారని తెలిపారు. అదేవిధంగా ఈ హాస్పిటల్ నమోదు ప్రక్రియలో కూడా తొలి స్థానంలో నిలవడం చాలా గర్వకారణమని ఆమె కొనియాడారు. ఈ సందర్భంగా ఆర్థో విభాగానికి సంబంధించిన ప్రతి ఒక్క వైద్యుడిని ఆమె ప్రత్యేకంగా పలకరించి వారిని ఆదరించారు. ఈ కార్యక్రమంలో ఆటో విభాగానికి సంబంధించిన వైద్యులు డాక్టర్ మొహమ్మద్ గౌస్, డాక్టర్ రాఘవేంద్ర రాజు, డాక్టర్ శాంతి స్వరూప్, డాక్టర్ చందన, డాక్టర్స్ స్వాంతన, డాక్టర్ సుదర్శన్, పి జి వైద్యులు మిథున్, శ్రీకాంత్, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూంమంత్రి పిలుపు

**- హుటా హుటిన ఢిల్లీకి మంత్రి సత్యకుమార్ యాదవ్.**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా పిలుపుతో ధర్మవరం ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ హుటా హుటిన ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. మంగళవారం అమిత్ షా నుంచి మంత్రి సత్య కుమార్ యాదవ్ కు ప్రత్యేక పిలుపు అందింది. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం ఢిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ని మంత్రి సత్యకుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలవనున్నారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలు, ముఖ్యంగా ఆరోగ్య, వైద్య విద్య రంగాల్లో కేంద్రరాష్ట్ర సమన్వయంతో అమలు చేయవలసిన పథకాలు, ఆసుపత్రుల అభివృద్ధి, మెడికల్ కాలేజీల బలోపేతం, ప్రజారోగ్యానికి సంబంధించిన పలు అంశాలపై చర్చ జరిగే అవకాశముందని మంత్రి కార్యాలయ వర్గం పేర్కొంటుంది. ఈ ఢిల్లీ పర్యటనలో మంత్రి సత్యకుమార్ యాదవ్ తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ కూడా పాల్గొననున్నారు. రాష్ట్ర అభివృద్ధి, కేంద్ర సహకారంతో చేపట్టవలసిన కార్యక్రమాలపై చర్చించనుండడంతో వీరి కలయిక ప్రాధాన్యత సంతరించుకుంది. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా గారితో జరిగే ఈ భేటీ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరిన్ని అభివృద్ధి అవకాశాలు, ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు తీసుకోబడతాయనే ఆశాభావాన్ని బీజేపీ నాయకులు వ్యక్తం చేస్తున్నారు.

# తహాశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా జాయింట్ కలెక్టర్



నంబులపూలకుంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా తహాశీల్దారు కార్యాలయంలో గల రెవెన్యూ రికార్డ్స్, మ్యుటేషన్ ఫైల్స్, రెవెన్యూ రిజిస్టర్ లు పరిశీలించారు. మండలంలోని పెడబల్లి గ్రామం నందు రిసర్వే పురోగతిపై సమీక్షించి, తప్పులు లేని రెవెన్యూ రికార్డు లు తయారు చేయాలని ఆదేశించారు. అలాగే స్వామిత్వ రిసర్వేపై గ్రామ కంతాల రిసర్వే పై సమీక్షించి తప్పులు దొర్లకుండా రికార్డ్స్ తయారు చేయాలని ఎంపిడిఓ, గ్రామ పంచాయతీ సెక్రటరీ లను ఆదేశించడం అయినది. తహాశీల్దారు కార్యాలయం తనిఖీలో భాగంగా కార్యాలయం మరమ్మతులు సోలార్ సి ఎస్ ఆర్ నిధులు మంజూ రు అయ్యాయని సదరు మరమ్మతులు తక్షణమే మొదలు పెట్టాలని ఏపీ ఎస్పీసీఎల్ సోలార్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నంబులపూలకుంట మండలం నందు గల ప్రభుత్వ భూముల వివరాలు ఆరా తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డీవో వివిఎస్ శర్మ, తాసిల్దార్ దేవేంద్ర నాయక్, రెవెన్యూ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయాలి

**సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం**



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:-నిబంధనలు సడలించి రైతులు పండించిన వ్యవసాయ, ఉద్యాన పంటలు ధాన్యం, మొక్కజొన్న, అరటి, పత్తి మొదలగు పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ కలిపి కొనుగోలు చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ రైతు సంఘం నియోజకవర్గం అధ్యక్షులు నరసింహులు డిమాండ్ చేశారు. మంగళవారం కళ్యాణదుర్గం, కెట్టూరు కార్యదర్శిలు ఆంజనేయులు తిమ్మ రాయుడు, పట్టణ సహాయ కార్యదర్శి బుడెన్ బ్రహ్మసముద్రం మండల సహాయ కార్యదర్శి రాంబాబు, తిప్పేస్వామి తదితరులతో కలిసి కళ్యాణదుర్గం ఆర్డీవో కి రైతు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమిలేని కవులు రైతులు అందరికీ అన్నదాత సుఖీభవ పథకం తో పాటు బ్యాంకు రుణాలు వ్యవసాయ, ఉద్యాన పథకాలు అన్నిటిని అమలు చేయాలని అన్నారు. మార్కెట్ ధర పడిపోతున్న అరటి, నిమ్మ బత్తాయి, ఇతర వ్యవసాయ, ఉద్యాన రైతులను తక్షణం ఆదుకోవాలని, రబి పంట కాలంలో సాగుచేసిన పంటలన్నిటికీ ఉచిత పంటల బీమా పథకంఅమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ఒకసారి రైతు రుణాలు అన్నిటిని మాఫీ చేసి రైతులను కౌలు రైతులను ఆదుకోవాలని, రైతు వ్యతిరేక విద్యుత్ బిల్లు సీడ్ బిల్లులను తక్షణం ఉపసంహరించుకోవాలని, వ్యవసాయ అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు 10 లక్షల రూపాయలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

# హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీవో



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ ను మంగళవారం పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. హాస్టల్లో చదువుతున్న ఇద్దరు విద్యార్థులకు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఆర్డిఓ విద్యార్థులతో విషయాలు అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనాలు, ఇతర సౌకర్యాలు సక్రమంగా అందుతున్నాయా అని విద్యార్థులు అడిగి సమాచారం తెలుసుకున్నారు. అలాగే ప్రమాదం జరిగిన విషయాన్ని విద్యార్థుల ద్వారా సమాచారాన్ని అడిగారు. ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలని విద్యార్థులను అడిగారు. హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని సిబ్బందికి ఆమె ఆదేశించారు. ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థుల గురించి విలేకరులు అడగగా ఆ సమస్యపై జిల్లా అధికారులు తగిన చర్యలు తీసుకుంటారని ఆమె తెలిపారు. ఆమె వెంట తహసిల్దార్ శ్రీనివాస రెడ్డి, ఎంఈఓ రమణ, హాస్టల్ వార్డెన్ రవీంద్రారెడ్డి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## తెదేపా జిల్లా అధ్యక్షులుగా మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

### హర్షం వ్యక్తం చేసిన నాగవనపల్లి మంజునాథ్



అమరాపురం మేజర్ న్యూస్ : మడకశిర నియోజకవర్గంలో అభివృద్ధికి నిరంతర కృషి చేయడంతో పాటు నియోజకవర్గ స్థాయి మడకశిర క్యాడర్ ను శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షునిగా శాసనసభ్యులు టిటిడి పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజును నియమించడం ఆనందానికి హద్దులు లేకుండా ఉందని అమరాపురం మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నాగవనపల్లి మంజునాథ్ పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ జిల్లా నాయకులు హోదాలో ఎనలేని కీర్తిని పొంది ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని మనస్ఫూర్తిగా మండల తెలుగుదేశం పార్టీ నాయకుల తరఫున కోరుకుంటున్నాట్లు ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇప్పుడిప్పుడే మడకశిర నియోజకవర్గంలో ఎక్కడ లేని విధంగా పరిశ్రమలను ఏర్పాటు చేయడంలో గాని గత ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణ జలాలను అమరాపురం చెరువుకు నింపే కార్యక్రమాల్లో గాని ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ఆహ్వానించడంలో గాని తనదైన శైలిలో వడకశిర నియోజక వర్గం ప్రజల గుండెల్లో ముద్ర వేసుకున్నటువంటి ఎమ్మెస్ రాజుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నాగవనపల్లి మంజునాథ్ అన్నారు.

## ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు బీమా చెక్కులు పంపిణీ



పరిగి మేజర్ న్యూస్ : వివిధ ప్రమాదాలలో మరణించిన కుటుంబాలకు మంగళవారం పెద్దిరెడ్డి పల్లి గ్రామంలో మృతుల కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మారుతి గతంలో ట్రాక్టర్ కిందపడి మృతి చెందడంతో భార్య మంజులకు రెండు లక్షలు, హేమంత్ మట్టి పెల్లలు మీద పడి మృతి చెందడంతో తండ్రి శివలింగప్పకు రెండు లక్షల రూపాయలు, కాలువపల్లి శివ గంగమ్మ కుమారుడు లోకేష్ కు, కోడిగెనహల్లి నాగభూషణం భార్య శ్యామలమ్మకు ప్రమాదంలో మరణించడంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా, సురక్ష బీమా యోజన చెక్కులు లీడ్ డెవలప్మెంట్ మేనేజర్ రమణకుమార్ అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రమాదాలు మరణించిన కుటుంబ సభ్యులకు చెక్కుల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు జిల్లా యువత కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, సిబ్బంది రమేష్, కొల్లాయ్య, మోహన్ కుమార్, జూల రెడ్డి, అక్కులప్ప, శివ, అశోక్, గంగాధర్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



## వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ సుమతి

అమడగూరు, మేజర్ న్యూస్: అమడగూరు మండల మహమ్మదా బాద్ మెయిన్ రోడ్లో మంగళవారం వాహనాలను ఎస్సై సుమతి తనిఖీ చేశారు. వాహన దారులు లైసెన్స్, హెల్మెట్ తప్పనిసరి కలిగి ఉండాలని సూచించారు. ఎస్సై సుమతి మాట్లాడుతూ ప్రాణాలు విలువ, బంధాలు విలువ తెలియజేశారు. ఒక మనిషి ఇంటి దగ్గర నుంచి బయలుదే రినప్పుడు అతని పైన ఆధారపడిన కుటుంబ సభ్యులు, భార్య, పిల్లలు ఆధారపడి ఉంటారని, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ గంగాధర్ పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సద్గురు నారాయణార్యారూఢ స్వాములవారి 52వ ఆరాధన, రథోత్సవం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని విరుపా పల్లి గ్రామంలో వెలసిన సద్గురు నారాయణార్యరూఢ స్వామి వారి 52వ ఆరాధన ఉత్సవాలు సోమవారం రాత్రి నిర్వహిం చారు. స్వస్తిశ్రీ శాలివాహన శకం 1947 శ్రీ విశ్వావసునామ సంవత్సర మార్గశిర బహుళ ఏకాదశి సోమవారం ఉదయం 9గంటలకు రుద్రాభిషేకం, బిల్వార్చన, మహా మంగళహారతి నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. సాయంత్రం 6గంటలకు రథన్ని పూలతో సుందరంగా అలంకరించి, రథములో ఉత్సవ విగ్రహాన్ని ఉంచి, మహిళలు కలశాలతో ఊరాలు, డ్రమ్స్, మంగళ వాయిద్యాలతో, నంది కోలాటలు, చెక్కభజనలు, భజనలతో వైభవంగా పురవీధుల గుండా స్వామి వారి రథోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వామి వారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథోత్సవాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో నారాయణ స్వామి మఠాధ్యక్షులు మారాచి సూర్యనారాయణ స్వామి, రిటైర్డ్ టీచర్ లక్ష్మీనారాయణ, శ్రీ నారాయణ స్వామి భక్తులు, గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యుల, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెంకటాద్రిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు ల్యాబ్ టాప్ వితరణ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వెంకటాద్రి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విద్యార్థులు సౌకర్యార్థము పూర్వ విద్యార్థులు ల్యాప్ టాప్ మరియు ప్రింటర్ను ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ శిరీష కుపూర్వ విద్యార్థులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, జ్ఞాన భారతి ప్రిన్సిపాల్ రమేష్ బాబు, పెద్ద ఎర్రి స్వామి, సునీల్, శ్యామ్, జయరాములు, హనుమంత రాయుడు, రిటైర్డ్ టీచర్ శ్రీరాములు, కిష్టయ్య, కీర్తి కుమార్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## "జిజ్ఞాస అగస్త్య ఫౌండేషన్ ఆన్లైన్ సైన్స్ ఫెయిర్" పోటీలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన యలగల వంక విద్యార్థినులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని యలగలవంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు వి అనన్య మరియు జి హరిత జిల్లాస్థాయి జిజ్ఞాస 2025 అగస్త్య ఫౌండేషన్ ఆన్లైన్ సైన్స్ ఫెయిర్ పోటలలో జిల్లా స్థాయిలో గెలుపొంది. రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు రఘురాం తెలియజేశారు. వీరికి శిక్షణ ఇచ్చిన సైన్స్ ఉపాధ్యాయులు సూరిబాబు, మరియు వెంకటరామ్ రెడ్డిలను ప్రధానోపాధ్యాయులు మరియు సహోపాధ్యాయులు అభినందించారు. అలాగే రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా విజయం సాధించాలని ప్రధానోపాధ్యాయులు, సహ ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్ రెడ్డి, వనిజ, రజిని, సత్యనారాయణరెడ్డి, చిత్తప్ప, యు శ్రీనివాసులు, వెంకటేష్ నాయక్, గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రవేటీకరణను
# వెంటనే ఉపసంహరించుకోవాలి.

### - అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు నరసింహ మూర్తి డిమాండ్.

**మడకశిర, మేజర్ న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, మెడికల్ కళాశాలలను పిపిపి పేరుతో కార్పొరేట్, ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పే విధానాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ 6400 కోట్ల రూపాయల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి పేరుతో కార్పొరేట్ ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పే విధానాన్ని విరమించుకోవాలన్నారు.తద్వారా రాష్ట్రంలో పేద విద్యార్థులందరూ కూడా వైద్య విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువగళం పాదయాత్రలో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల




రోజులలో పేద విద్యార్థుల కష్టాలు తీరుస్తామని, విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, వసతి దీవెన బకాయిలు విడుదల చేస్తామని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదని, రాష్ట్రంలో ఉన్న విద్యారంగా సమస్యలన్నీ పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేస్తూ తహసిల్దార్ కళ్యాణ్ చక్రవర్తికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆలోచనను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు బద్రీనాథ్, గిరీష్, రాహుల్, యశ్వంత్, చిత్రలింగ, ధనుష్, చరణ్, ప్రవీణ్, తిప్పేస్వామి, శశినాయక్, చిత్రలింగ, దర్శన్, సుశాంత్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళతాం.

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గౌని ప్రతాప్ రెడ్డి



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పట్టణంలోని వివిధ వార్డుల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకుని, అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్యలను పరిష్కరిం చడం కోసం వార్డు పర్యటనలను చేపట్టినట్లు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గౌని ప్రతాప్ రెడ్డి తెలిపారు. ప్రజల వద్దకు ప్రతాప్ అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయనన ఆత్మకూరు వీధిలో పర్యటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల కోరిక మేరకు అక్కడే ఉన్న దర్గాను సందర్శించారు. త్వరలో ఉరుసు జరుగుతున్నందున అక్కడ పెరిగిన కంపచెట్లు, పిచ్చి మొక్కలను తొలగించేలా మున్సిపల్ కమీషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వసంతకుమార్ గౌడ్, మైనార్టీ నాయకులు భాషా, గోనబావి శర్మస్, నిజాంవలి, రఫీక్, ఆయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ శిక్షణా తరగతులకు హాజరైన

### మండల కన్వీనర్ ఈ కృష్ణమూర్తి

**అమరాపురం మేజర్ న్యూస్ :** కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో తెదేపా నాయకులకు శిక్షణ తరగతులు జరుగుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా అమరాపురం మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కృష్ణమూర్తి మరియు మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు. శిక్షణ తరగతుల గురించి వారు మాట్లాడుతూ రెండు రోజుల పాటు 100 మంది పార్టీ మండలాధ్యక్షులకు శిక్షణ ఇస్తారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వీటిని లాంఛనంగా ప్రారంభించారు. మంత్రులు, సీనియర్ నాయకులు శిక్షణ తరగతులకు హాజరై నాయకులతో మాట్లాడుతారని, ఈ శిక్షణ తరగతులు ద్వారా కొత్త తరం పార్టీ నాయకుల్ని తయారు చేయాలని పార్టీ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. శిక్షణ తీసుకున్న వారిలో 10 శాతం మందైనా స్వశక్తితో ఎదిగేలా ఉండేలా కార్యచర్యణ రూపొందించారని, సమస్య వచ్చినప్పుడు చర్చించటం కాకుండా సమస్య తలెత్తకుండా వ్యూహరచన ఎలా చేయాలో వీరికి దిశానిర్దేశం చేస్తారు. ప్రత్యర్థుల ఎత్తుగడల్ని ముందే పసిగట్టే విధంగా యంత్రాంగాన్ని తయారు



చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తెలుగుదేశం జాతీయ పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ భవన్లో మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శుల శిక్షణా తరగతుల కార్యక్రమంలో పాల్గొన్నారు. నాయకత్వ లక్షణాలు ఎలా పెంపొందించుకోవాలి, ప్రజలతో ఎలా మమేకం కావాలో శిక్షణా తరగతుల్లో అవగాహన కల్పించారు. టీడీపీ ఆవిర్భవించి 40 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా పార్టీ చరిత్ర ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడికి తెలియాలని సూచించారు. పార్టీ క్లిష్ట పరిస్థితులు ఎలా ఎదుర్కొందో అవగాహన కల్పించారని తెలియజేశారు.

## తెదేపా జిల్లా అధ్యక్షులుగా
## మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

### హర్షం వ్యక్తం చేసిన క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్



**అమరాపురం మేజర్ న్యూస్ :** మడకశిర నియోజకవర్గంలో అభివృద్ధికి నిరంతర కృషి చేయడంతో పాటు నియోజకవర్గ స్థాయి మడకశిర క్యాడర్ ను శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షునిగా శాసనసభ్యులు టిటిడి పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజును నియమించడం ఆనందానికి హద్దులు లేకుండా ఉందని అమరాపురం మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్ పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ జిల్లా నాయకులు హోదాలో ఎనలేని కీర్తిని పొంది ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని మనస్ఫూర్తిగా మండల తెలుగుదేశం పార్టీ నాయకుల తరఫున కోరుకుంటున్నాట్లు ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇప్పుడిప్పుడే మడకశిర నియోజకవర్గంలో ఎక్కడ లేని విధంగా పరిశ్రమలను ఏర్పాటు చేయడంలో గాని గత ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణ జలాలను అమరాపురం చెరువుకు నింపే కార్యక్రమాల్లో గాని ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ఆహ్వానించడంలో గాని తనదైన శైలిలో వడకశిర నియోజక వర్గం ప్రజల గుండెల్లో ముద్ర వేసుకున్నటువంటి ఎమ్మెస్ రాజుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్ అన్నారు.



# ఏడీసీసీ బ్యాంకు ఎదుట ధర్నా

**శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ ప్రాథమిక వ్యవసాయ సహకార ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో మంగళవారం పుట్టపర్తి జిల్లా కేంద్రంలోని ఏడీసీసీ బ్యాంకు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జీవో నెంబర్ 36 అమలు చేయాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని ,2019-2024 వేతన సవరణ చేయాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని, ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, 2019 తర్వాత చేరిన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, సొసైటీ లాభనష్టాలతో సంబంధం లేకుండా జీతాలు చెల్లించాలన్నారు. షేర్ ధరంపై డివిడెంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగానికి వెన్నెముకగా ఉన్న సహకార సంఘాలను బలోపేతం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల సమస్యలతో పాటు రైతుల సమస్యలను కూడా పరిష్కరించాలన్నారు. చిన్న, సన్నకారు రైతులకు వెన్నెముకగా ఉన్న సహకార వ్యవస్థను పటిష్టం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ధర్నా అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిస్టిక్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ కృష్ణ నాయక్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ ఉద్యోగుల యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు జివిఎల్ నరసింహులు, అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు, హరికృష్ణ, కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి పైపల్లి గంగాధర్, యూనియన్ జిల్లా నాయకులు హనుమంత్ రెడ్డి, దామోదర, అన్వర్, రామాంజి, భారతి, నాగవేణి తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నాకు కోఆపరేటివ్ సర్వీసెస్ అసోసియే షన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీరాములు,లీలావతిమ్మ, ఏడిసిసి బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ నాయకురాలు సుమిత సంఘీభావం తెలిపారు.

## సబ్సిడీతో రైతులకు వేరుశనగ విత్తన కాయలు పంపిణీ

**తలుపుల, మేజర్ న్యూస్:** రబీ సీజన్లో బోర్లు, బావుల కింద వేరుశనగ పంట సాగు చేయదలుచుకున్న రైతులకు సబ్సిడీ ధరతో వేరుశనగ కాయలు అందజేస్తున్నట్లు మంగళవారం మండల వ్యవసాయ అధికారి పి. నాగ మధుసూదన్ తెలిపారు. ఈ సంద ర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా బోర్లు, బావులు కింద వేరుశనగ పంట సాగు చేయదలుచుకున్న మండల రైతులు ముందుగా రైతు సేవ కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా సూచించారు. ఇందుకు ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్, కరెంట్ బిల్లు, ఫోన్ నెంబర్ తీసుకెళ్లి రైతు సేవా కేంద్రాల్లో రైతులు తమ పేర్లు నమోదు చేయించు కోవాలని తెలిపారు. ఒక్కో వేరుశనగ బస్తా రైతు వాటా 1656 రూపాయలు చొప్పున ప్రభుత్వం నిర్ణయించినట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

## టిడిపి అధ్యక్షులుగా ఎన్నికైన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు హృదయపూర్వక శుభాకాంక్షలు

### తెదేపా మండల అధ్యక్షులు నాగరాజు.



**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన మనసున్న మారాజు మనసున్న మారాజు మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ మడకశిర మండల అధ్యక్షులు కల్లుమరి నాగరాజు తదితరులు.



## ఏకగ్రీవంగా తనకల్లు మండల
## యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

**తనకల్లు, మేజర్ న్యూస్ :** ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల నూతన కమిటీని జిల్లా కోశాధికారి డి.శ్రీనివాసులు అధ్యక్షతన, ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి చెన్నూర్ తాహెర్ వలి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మల్లికార్జున ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. తనకల్లు మండల గౌరవ అధ్యక్షులుగా కె.రాజా రెడ్డి, అధ్యక్షులుగా కొలిమి ఖాజా మోహి యోద్దీన్, ఉపాధ్యక్షు లుగా బాలకృష్ణ రెడ్డి,కొలిమి గౌసియా, ప్రధాన కార్యదర్శిగా %ం% గణేష్, కోశాధికారిగా బి. గంగాధర్ నాయక్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా వి.సంతోష్ కుమార్, పి. మహబూబ్, షరీఫ్, ఆడిట్ కమిటీ కన్వీనర్ బి. రామాంజులు నాయక్ కార్యదర్శులు గా అనిల్ నాయక్, హేమలత ,నూర్ ఖాన్, అబీద, కుళ్ళాయి నాయక్, సద్దాం హుస్సేన్, శివ శంకర్ రెడ్డి ఎన్నికయ్యారు. యూటీఎఫ్ నూతన కమిటీ తమ వృత్తి ధర్మాన్ని పాటిస్తూనే, విద్యారంగా పరిరక్షణ కోసం, ఉపాధ్యాయుల హక్కుల సాధనకు, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకై నిరంతరం ప్రయత్నిస్తామని ఈ సంద ర్భంగాతెలియజేశారు. ఉపాధ్యాయులకు అధికారులు వారధిగా సమన్వయంచేసుకుంటూ విద్యాశాఖ గౌరవాన్ని పెంచే దిశగా కృషి చేస్తామని తెలియజేశారు.వీరికి నాయకులు సుధాకర్ , రవివర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.



## టిడిపి కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి నాయకులు

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం రాచేపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు రవి సతీమణి ప్రమీలా అకస్మికంగా మృతి చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న టీడీపి నాయకులు ప్రమీలా మృతికి నివాలర్పించడం జరిగింది.అనంతరం రవి కుటుంబాన్ని వారు పరామర్శించి మీ కుటుంబానికి టిడిపి పార్టీ అండగా వుంటుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మండల కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు, సింగిల్ విండో ఛైర్మన్ గుర్రం లక్ష్మీనారాయణ,సీనియర్ నాయకులు గుత్తా సి.ఆదినారాయణ,వెంకటేష్, కొయ్యగూర పెద్దన్న, డీలర్ వెంకటనారాయణ,రంగారెడ్డి, విజయ్ కుమార్ ,రామకృష్ణ,మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్.ఈ. బి.దేవి.



అనంతపురం, మేజర్ న్యూస్ : డిసెంబర్ 21 న ఆదివారం నాడు జరుగు పల్స్ పోలియో కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ తో పాటు అన్ని అనుబంధ శాఖలు పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అందుకు అనుగుణంగా అన్ని వైద్య ఆరోగ్యశాఖ అనుబంధ శాఖలను సమన్వయం చేసుకొని పల్స్ పోలియో కార్యక్రమం ను విజయవంతం చేస్తామని ఈ సందర్భంగా ఓ ప్రకటనలో తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమము పై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడం కోసం అందుకు సంబంధించినటువంటి వాల్ పోస్టర్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తన కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు సంవత్సరాల వయస్సు లోపు ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు ఇవ్వడం జరుగుతుందని , ప్రస్తుతం భారతదేశము పోలియో రహిత దేశంగా ప్రకటించబడినప్పటికీ కొన్ని దేశాల్లో పోలియో ఇప్పటికీ ఉన్నందువల్ల తిరిగి మన దేశంలో పోలియో కేసులు మనదేశంలో రావచ్చని ముందు జాగ్రత్తగా పోలియో చుక్కలు ఐదు సంవత్సరంలోపు పిల్లలందరికీ తగిన మోతాదులో ప్రతిసారి పోలియో వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పోలియోపై విజయం సాధించడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డా. డాక్టర్ డేవిడ్ సెల్వరాజ్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శేష భూషణ్ రెడ్డి, జిల్లా లెప్రసీ,టీబి, ఎయిడ్స్ అధికారి డాక్టర్ జయలక్ష్మి, జిల్లా మలేరియా అధికారి ఓబులు,డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ విష్ణు మూర్తి మొదలగు వారు పాల్గొన్నారు

## సస్యరక్షణ చర్యల పై రైతులకు అవగాహన



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం కందుకూరు, జంగాలపల్లి రైతు సేవ కేంద్రం పరిధిలో పోలం పిలుస్తుంది కార్యక్రమం ఏవో ఏ వెంకట్ కుమార్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు సాగుచేసిన పంటలను పరిశీలించి.. ఏ తెగుళ్ళకు, ఎలాంటి మందులు పిచికారి చేయాలి, సస్యరక్షణ చర్యలు గురించి ఏవో వెంకట్ కుమార్ తెలియజేశారు. మండలంలో మొక్కజొన్న పంటలు ఎక్కువ విస్తీర్ణంలో సాగు సాగు చేశారని, రైతులకు యూరియా , డిఏపి ఎరువులను ప్రతి రైతుసేవ కేంద్రంలో అందుబాటులో ఉంచుతామని తెలిపారు. గ్రామంలోని రైతులు ప్రతి పంటకు మద్దతు ధరలు ప్రభుత్వం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఏవో ను కోరారు. మద్దతు ధర ఇచ్చే విధంగా ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు, బి. మురళీకృష్ణ , వీఆర్వో, రైతు సేవా కేంద్ర సిబ్బంది మల్లికార్జున, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## చిన్నారి ఆరోగ్య సమస్యపై స్పందించిన మంత్రి సత్య కుమార్ యాదవ్

- సహాయక చర్యలు తీసుకోవాలని హరీష్ బాబుకు ఆదేశాలు



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణానికి చెందిన పేద చేనేత కార్మికులు జిహెవేశ్వర, లక్ష్మి దంపతుల కుమార్తె జీవితం తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయం ఇటీవల స్థానికంగా మంత్రి దృష్టికి వచ్చింది. ఈ పరిస్థితిని తెలుసుకున్న రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెంటనే స్పందించి, బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు కి ఆదేశించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ధర్మవరం కేశవనగర్‌లో ఉన్న జీవిత నివాసానికి స్వయంగా వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా చిన్నారి జీవిత ఆరోగ్య పరిస్థితిని ప్రత్యక్షంగా అడిగి తెలుసుకుని, వైద్యుల అభిప్రాయాలను సేకరించారు. అవసరమైన మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు ప్రభుత్వం తరపున అన్ని విధాల సహకారం అందిస్తామని కుటుంబానికి భరోసా ఇచ్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారికి తక్షణ వైద్య సహాయం అందేలా సంబంధిత వైద్య శాఖ అధికారులు, ఆసుపత్రి యాజమాన్యంతో సమన్వయం చేస్తామని హరీష్ బాబు తెలిపారు. పేద చేనేత కుటుంబాలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ముఖ్యంగా ఆరోగ్య సమస్యల్లో ఎవ్వరూ ఒంటరిగా ఉండాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

## అక్రమ వలసదారులకు ఓటు తొలగించాలి

- దేశంలో ఎస్ ఐఆర్ అమలుకు ప్రతి ఒక్కరు సహకరించాలి

- బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : దేశంలో ప్రవేశించిన అక్రమ వలసదారులకు ఓటు హక్కును తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తుంటే, వాటిని అడ్డుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నించడం సిగ్గుచేటు అని బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం బిజెపి జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు కావు రామచంద్రారెడ్డి , రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాసులు ,రాష్ట్ర సెల్స్ కన్వీనర్ చిరంజీవి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో గత 70 సంవత్సరాలుగా అక్రమ వలసదారులు ఎంతో మంది వచ్చినప్పటికీ వారిని ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ ఓటు ఇచ్చి ప్రోత్సహించిందని తెలిపారు. దేశంలో నివసిస్తూ విద్రోహ చర్యలకు పాల్పడుతూ, అక్రమాలకు పాల్పడుతున్న వలసదారులపైన కఠిన చర్యలు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటుంటే, వారిని పెంచి పోషించిన కాంగ్రెస్ ప్రభుత్వం వారిని కాపాడే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. ఎస్ఐఆర్ ప్రస్తుతానికి దేశానికి ఎంతో అవసరమని, శత్రుదేశాలు మనమీద అనేక రకాలుగా మన దేశాన్ని ఆర్థికంగా అంతర్గతంగా గొడవలు ప్రయత్నం ఈ వలసదారులు వల్ల చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలలో వీరి ప్రభావం ఎక్కువ ఉందని కేంద్ర ప్రభుత్వం వీరిపైన తీసుకునే చర్యలు ప్రజలు అందరూ మద్దతు ఇవ్వాలని అక్రమ వలసదారుల నుంచి మన దేశాన్ని కాపాడుకోవాలని పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజల్లోకి ఎస్ ఐ ఆర్ పై అవగాహన కల్పించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, ఆంజనేయులు, శ్రీదేవి, సీనియర్ నాయకులు రత్నమయ్య,లలిత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, ఈశ్వర్ ప్రసాద్, మారుతి గోవింద ప్రసాద్, జిల్లా కార్యదర్శులు నారాయణరెడ్డి కవితా శర్మ, అరుణ రెడ్డి, మల్లిక కిసాన్ మోర్చా అధ్యక్షులు దామోదర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు సౌభాగ్య, ఎస్సీ మోర్చా అధ్యక్షులు మల్లోబులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్పును విరమించుకోవాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పును కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నారాయణస్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి, ది వికచిత్, భారత్, గ్యారెంటీ పర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ పేరు కొత్త పథకాన్ని ప్రతిపాదిస్తూ, సంబంధిత బిల్లును లోకసభకు పంపిందని, ఈ పథకం ఆమోదం పొందితే ఉపాధి కూలీలకు తీవ్ర నష్టం కలిగే ప్రమాదం ఉందనీ ఆయన పేర్కొన్నారు. పేరు మార్పుతో ఒరిగిందేమీ లేదని, ధరలు పెరుగుదలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని, పని దినాలు పెంచాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి కేశవ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి పథకంపై కేంద్ర ప్రభుత్వం మొదటి నుంచి శీతకన్ను వేసిందని వాడకుండా బతుకమ్మ పదం వాడటానికి ప్రయత్నం చేస్తున్నారని, పని అనే గ్యారెంటీ పదం అని తీసివేశారు. కొత్తగా నిన్న పార్లమెంట్లో ఈ పథకానికి సంబంధించిన కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వాటా కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం, ప్రతిపాదించడం వల్ల రాష్ట్రంలో 40 శాతం అధిక భారం పడి ఉపాధి కూలీలకు పని కల్పించలేక పరిస్థితులు ఎదురు అవుతుందని అన్నారుఅన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంచి పాత పద్ధతిలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22వ తేదీ కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ధర్నాకు వ్యవసాయ కూలీలు పేద ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు ఆఫీస్ బ్యాలెన్స్, దేవేంద్ర సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం జిల్లా అధ్యక్షులుగా శివతేజేశ్వర్ రెడ్డి

- నియామక పత్రం అందజేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : భారతీయ జనతా యువజన మోర్చా (బీజేవైఎం) జిల్లా నూతన అధ్యక్షులుగా తేజేశ్వర్ రెడ్డి నియమితులయ్యారు. మంగళవారం బిజెపి జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ తేజేశ్వర్ రెడ్డికి బీజేవైఎం జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఏబీవీపీ లో విద్యార్థుల సమస్యల సాధన కోసం పోరాటాలు చేసిన శివతేజేశ్వర్ రెడ్డి అనుభవం బీజేపీ యువమోర్చా బలోపేతానికి ఉపయోగపడుతుందని బిజెపి నేతలు భావించి ఎన్నిక చేశారు. శివ తేజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నన్ను నమ్మి అప్పగించిన బాధ్యతలను వమ్ము చేయకుండా క్షేత్రస్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేసి బాధ్యతాయుతంగా నడుచుకుంటూ యువకుల్లో బీజేపీ భావజాలన్ని వ్యాప్తి చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. జిల్లా



అధ్యక్షులుగా ఎన్నికకు సహకరించిన కల్పించినందుకు బిజెపి రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర సెల్స్ కన్వీనర్ చిరంజీవి , యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులకు అందరికి కృతజ్ఞతలు తెలిపారు.



## చామ చైనుబైలు గ్రామంలో
# పొలం పిలుస్తోంది కార్యక్రమం

**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని చామచేనుబైలు గ్రామంలో మంగళవారం వ్యవసాయ అధికారి నిర్వహించడం పొలం పిలస్తొంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులతో ట్రై వ్యవసాయ అధికారి షాబాద్ మాట్లాడుతూ వాతావరణ బీమా, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద మామిడి ,వరి, వేరుశనగ, టమో రైతులు ప్రీమియం మీసేవ కేంద్రంలో కట్టుకోవాలని తెలియజేశారు. మామిడి 1800, వేరుశనగ 480, టమోట1600, వరి 630, ఎకరాకు ప్రీమియం భీమా కట్టుకోవా ల్సిందిగా రైతులకు తెలియజేయడమైనది. వేరుశనగ లో విత్తన శుద్ధి 1 కిలో విత్తనానికి 2 ఎంఎల్ ట్యూబ్ కానజల్ , 8 జిఎం ట్రైకోడర్మా విరిడీ , 2 ఎం ఎల్ ఇమిడి క్లోప్రైడ్ వాడాలని తెలియచేయడం జరిగింది. వేరుశనగ పంటలో వచ్చే పురుగులు, తెగుళ్ల పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించడం జరిగింది. జిప్సం 195 రూపాయలు 50 కిలోల బ్యాగు అందుబా!టులో ఉంది కాబట్టి రైతులందరూ కచ్చితంగా ఎకరాకు 04 బస్తాలు రబీ వేరుశనగ కు జిప్సం వాడాలని తెలియజేయడమైనది. కార్యక్రమంలో ఎం ఏ ఓ షాదాబ్, వి ఎస్ ఏ మనోహర్, రైతులు పాల్గొన్నారు.

## హీరేహాళ్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పి. జగదీష్

### సమస్యలపై పోలీస్ స్టేషన్కు వచ్చిన ప్రజలు దగ్గర స్నేహపూర్వకంగా మెలగాలి అసాంఘిక శక్తుల పట్ల నిరంతరం అప్రమత్తత అవసరం ఎస్పీ పి. జగదీష్



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండల పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ పి. జగదీశ్ మంగళవారం ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు.. జాతీయ రహదారి లో భాగంగా పోలీస్ స్టేషన్ వెళ్తున్న క్రమంలో కళ్యాణ్ దుర్గం డిఎస్పి రవిబాబు, రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణ తో కలిసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.. అనంతరం పలు రికార్డులను తనిఖీ చేశారు.. స్టేషన్ పరిసరాలు పరిశుభ్రతంగా ఉంచుకోవాలని ఎస్ఐకి గురు ప్రసాద్ రెడ్డికి సూచించారు.. అనంతరం మండలంలోని ప్రసిద్ధిగాంచిన మురిడి ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించారు.. ఆయనకు పూర్ణకుంభంతో దేవాదాయశాఖ అధికారులు ఈవో సిబ్బంది స్వాగతం పలికారు.. అనంతరం ఆలయ అర్చకులతో కలిసి మాట్లాడుతూ ఆలయ ప్రాచీన చరిత్ర గురించి తెలుసుకున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు రామాంజనేయులు, అర్చక సమైక్యమండలి సభ్యుడు పవన్ దేవాదాయ శాఖ ఈవో కే నరసింహారెడ్డి అన్నారు.. స్థానిక ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్, సర్పంచ్ గంగప్ప, పోలీసులు కృష్ణారెడ్డి, రామాంజనేయులు, రంగారెడ్డి, గంగన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు..



# ఎస్టియు రాష్ట్రనేతకు ఘన సన్మానం.

**కుందుర్పి(మేజర్ న్యూస్)** రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టియు)రాష్ట్రనేత కృష్ణమూర్తికి మంగళవారం ఘనసన్మాన కార్యక్రమం జరిగింది. గత రెండురోజుల క్రితం కడపకేంద్రంగా జరిగిన ఎస్టీయూ 79వ రాష్ట్రకౌన్సిల్ సమావేశంలో ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కుందుర్పి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఆంగ్లఉపాధ్యాయులు, కుందుర్పినివాసి కృష్ణమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మండలకేంద్రంలో ని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్టియు మండల సమితి అధ్యక్ష,కార్యదర్శులు రేవన్న,తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్రఉపాధ్యక్షులు కృష్ణమూర్తిని దుశ్యాలవ పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయ సమస్యలపై పోరాట చరిత్ర కలిగిన రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్రఉపాధ్యక్షులుగా మనప్రాంతవాసి కృష్ణమూర్తి ఎంపిక కావటం,ఆయన ఉపాధ్యాయసంఘంలో చురుగ్గా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంకోసం చేసిన సేవలను పలువు ఉపాధ్యాయులు గుర్తుచేశారు. అనంతరం ఆయనను దృశ్యాలవ,పూలమాలతో ఘనంగా సత్కరించారు. సన్మానగ్రహీత మాట్లాడుతూ రాష్ట్రనాయకత్వం ఎంతో నమ్మకంతో తనకు అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా పాటించి వారు నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా ఉపాధ్యాయ సమస్యలపై అందరితో కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఇన్ సర్వీస్



ఉపాధ్యాయులకు టెట్ నిర్వహణ సరైంది కాదన్నారు. ఉపాధ్యాయుల రావలసిన డి.ఎ బకాయిలు 30లక్షల, పి.ఆర్.సి పై కమీషన్ వేసి 30% ఐ.ఆర్ నుప్రకటించాలని డిమాండ్ చెశారు. ఈకార్యక్రమంలో ఎస్టీయు మండలఆర్థిక కార్యదర్శి మంజునాథ,జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణం రాజు, జిల్లాకార్యదర్శి జయరాములు,ఆర్థిక సహాయకార్యదర్శి చన్నరాయప్ప, జిల్లా మహిళా కన్వీనర్ వాణిశ్రీ, జిల్లా కౌన్సిలర్స్ శివలింగప్ప, నాగరాజు, హనుమంతప్ప, క్రిష్ణమూర్తి,రాజు,తిప్పేస్వామి, మండల నాయకులు సుబ్బరామప్ప, మహేష్ రామాంజనేయులు,మల్లికార్జున,శివకుమార్, పి.డిలు మంజునాథ,వీరేష్, దేవేంద్ర, అఖిల్,గురుస్వామి కె.బాబు, వై.యం. మల్లికార్జున, చిరంజీవి, హనుమంతరాయుడు. పుష్పావతి, గీతారాణి, సుధామణి, రాజేశ్వరి, రోచనాపాణి,అరుణ,భాగ్యలక్ష్మి, పెన్నోబళేసు, లింగరాజు, దామోదర్,నాగేష్ బాబు పాల్గొన్నారు.

# శీతకాలంలో పెరుగుతున్న హార్ట్ ఎటాక్స్

### – తీసుకోవాల్సిన జాగ్రత్తలు : డాక్టర్ మూడే సందీప్



సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ కిమ్స్ సవీర, అనంతపురం

**అనంతపురం, మేజర్ న్యూస్:** శీతాకాలంలో హార్ట్ ఎటాక్ ప్రమాదం నిజంగా కొంచెం ఎక్కువగా ఉంటుంది. శీతకాలంలో శరీరంలో సింపాతటిక్ యాక్టివిటీ అధికంగా ఉండటం వలన రక్తనాళాలు కుదించుకుపోవడం, రక్తపోటు పెరగడం, ఉదయం వేళల్లో శరీరంపై ఒక్కసారిగా ఒత్తిడి పడటం వంటి కారణాలతో ప్రమాదం పెరుగుతుంది. కాబట్టి గుండె జబ్బు ఉన్నవారు వెచ్చటి దుస్తులు వేసుకోవడం, షుగర్ మరియు బిపిని అదుపులో ఉంచుకోవాలి. అధికంగా వ్యాయామం చేయకూడదు, మందులు సమయానికి వాడడం చాలా ముఖ్యం. ఛాతిలో నొప్పి, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది, చెమటలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గర్లోని ఆసుపత్రికి వెళ్లాలి."

శీతాకాలంలో హార్ట్ పేషెంట్లు తీసుకోవాల్సిన – ప్రధాన జాగ్రత్తలు ఇవి:లి

– ఉదయం చాలా చలిగా ఉన్నప్పుడు నేరుగా బయటకు వెళ్లకుండా, కొద్ది సేపు ఇంట్లోనే నడక, వ్యాయామం చేసి శరీరాన్ని వార్మ్ చేసి బయటికి వెళ్లాలి. శరీర ఉష్ణోగ్రత స్థిరంగా ఉండే విధంగా చూసుకోవాలి

– బీపీ, షుగర్ ఉన్నవారు రక్తపోటు, రక్తంలో గ్లూకోజ్ను క్రమం తప్పకుండా చెక్ చేసుకోవాలిబీ అవసరమైతే డాక్టర్ సలహా మేరకు మందుల డోసులను సర్దుబాటు చేసుకోవాలి.

– ఫిజికల్ యాక్టివిటీ పూర్తిగా ఆపివేయకుండా, నడక, లైట్ ఎక్సర్సైజ్, యోగా లాంటి సాఫ్ట్ యాక్టివిటీలను రోజూ కొనసాగించడం గుండె ఆరోగ్యానికి మంచిది.

– సిగరెట్, ఆల్కహాల్ వంటివి రక్తనాళాలపై ఎక్కువ హానికరం చూపుతాయి కాబట్టి వీటిని మానేయడం మరింత అవసరం.

– హార్ట్ ఎటాక్ సూచించే ముఖ్య లక్షణాలు – ఛాతీలో నొప్పి లేదా బరువు, ఎడమ చేతి, దవడ, వెన్నుకు వ్యాపించే నొప్పి, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది, చల్లటి చెమటలు, తీవ్రమైన అలసట. ఇటువంటి లక్షణాలు 10–15 నిమిషాలకు మించి ఉంటే ఒక్క నిమిషం ఆలస్యం చేయకుండా దగ్గరలో ఉన్న ఎమర్జెన్సీ ఆసుపత్రికి వెళ్లాలి.

## అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేపై
# తప్పుడు ప్రచారం!!

### సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసిన, నూరు మహమ్మద్ పై ఎఫ్ఐఆర్ చేయాలని, వన్ టౌన్ సీఐ కి ఫిర్యాదు!!



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే ,దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ గారిపై తప్పుడు వార్తలు ప్రచారం చేస్తూ సోషల్ మీడియా ద్వారా ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేసిన, నూర్ మహమ్మద్ పై పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు డిమాండ్ చేశారు. నిన్నటిదినం ఒక ప్రధాన పత్రికలో, ప్రచురితమైన ,ఎంపీ అయినా మాకు , 10 శాతం, ఇవ్వాల్సిందే, అనే కథనం, వాస్తవానికి ఇతర నియోజకవర్గంలో జరిగిన సంఘటనకు సంబంధించినదని వారు పేర్కొన్నారు. ఆ కథనాన్ని వక్రీకరిస్తూ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే, దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కి, సంబంధం ఉన్నట్లు తప్పుడు అర్థం వచ్చేలా నూర్ మహమ్మద్ తన ఫేస్బుక్ ఖాతాలో పోస్ట్ చేయడం తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు. అంతేకాక, ఆ కథనానికి ఎమ్మెల్యే గారి ఫోటోను జతచేసి, ఇది మంచి ప్రభుత్వం, అనే క్యాప్షన్తో తెలుగుదేశం పార్టీపై, ఎమ్మెల్యేపై ఉద్దేశపూర్వకంగా బురద జల్లే ప్రయత్నం చేశాదని ఆరోపించారు. ఇది పూర్తిగా అసత్యం, అవాస్తవం మాత్రమే కాకుండా ప్రజలను తప్పుదోవ పట్టించే చర్యగా పేర్కొన్నారు. ఈ విధమైన నిరాధార ఆరోపణలు ఎమ్మెల్యే వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించడమే కాకుండా, అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టకు తీవ్ర నష్టం కలిగించాలనే దురుద్దేశంతో చేసిన కుట్రగా కార్యకర్తలు భావిస్తున్నారు. అందువల్ల, సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని తప్పుడు వార్తలు ప్రచారం చేసిన, నూరు మహమ్మద్ పై వెంటనే ఎఫ్ఐఆర్, నమోదు చేసి, నేరస్తుడిగా పరిగణించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు పోలీస్ అధికారులను కోరారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి అసత్య ప్రచారాలు పునరావృతం కాకుండా చట్టపరంగా గట్టి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## నల్లమాడ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

**నల్లమాడ, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ తో పాటు, సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని మంగళవారం శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తనిఖీ చేశారు. సందర్భంగా స్టేషన్ లోని రికార్డులతో పాటు కేసులు వివరాలను సిఐ నరేందర్ రెడ్డి ని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆపై స్టేషన్ భవనాన్ని ఎస్పీ పరిశీలించారు. భవనం పాత బడటం, పైకప్పు పెచ్చులు ఊడి పోవడం గమనించిన ఎస్పీ, నూతన భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని చూడాలని సిఐ కి ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉరివేసుకొని వివాహిత ఆత్మహత్య

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి మండల పరిధిలోని గన్నవారిపల్లి కాలనీ లో వివాహిత ఆత్మహత్య చేసుకున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాలు మనకు గన్నేవారి పల్లి కాలనీకి చెందిన సాయి సరళ(29) మంగళవారం తన ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతురాలు తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టినట్లు రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు.




## జాతీయ వినియోగదారుల దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

**పుట్టపర్తి. మేజర్ న్యూస్ :** జాతీయ వినియోగదారుల దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తెలిపారు. వినియోగదారుల దినోత్సవం వేడుకలను ఈనెల 18 నుండి 24 వరకు జరుగుతాయని శ్రీ సత్యసాయి జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షుడు సురేష్ కుమార్ పేర్కొన్నారు. సమాఖ్య తయారుచేసిన పోస్టర్లను మంగళవారం జాయింట్ మౌర్య భరద్వాజ్, జిల్లా పౌరసరఫరా శాఖ అధికారి వంశీ కృష్ణారెడ్డి లు పోస్టర్లను ఆవిష్కరించారు. వినియోగదారుల సంఘాలు గ్రామస్థాయి నుండి జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని,విద్యార్థులకు నిర్వహించే ప్రతిభ పోటీలను విజయవంతంగా నిర్వహించాలని సూచించినట్లు శ్రీ సత్య సాయి జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు సురేష్ కుమార్ తెలియజేశారు.

## విద్యార్థుల రహదారి ప్రమాదంపై కలెక్టర్ ఆగ్రహం..

### వార్డెన్ తో సహా నలుగురు ఉద్యోగులు సస్పెన్షన్



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలోని ఓబుల దేవర చెరువు మండల కేంద్రంలో జరిగిన రహదారి ప్రమాదంలో ఎస్సీ హాస్టల్ కు చెందిన విద్యార్థులు గాయపడగా, ఈ ఘటనపై శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ వసతిగృహం వార్డెన్ కృష్ణ నాయక్ తో పాటు వంట మనిషి అఖిల, కమ్మటి గురు ప్రసాద్, వాచ్మెన్ బాలమ్మ లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వసతి గృహంలో చదువుతున్న విద్యార్థులు సమీపంలోని అయ్యప్ప స్వామి ఆలయముకు వెళ్లి భోజనం తెచ్చుకునే క్రమంలో రహదారి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 9వ తరగతి చదువుతున్న లక్ష్మీ నరసింహాతో పాటు భార్గవ్ లు గాయపడ్డారు. అనంతపురం సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మీ నరసింహ పరిస్థితి కాస్త విషమంగా ఉన్నట్టు సమాచారం. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ శ్యాం ప్రసాద్ వార్డెన్ తో పాటు నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసినట్టు డీఎస్సీ డబ్ల్యూ ఈఓ రెడ్డి బాలాజీ పేర్కొన్నారు.






# సమాధానం చెప్పకుండా పారిపోతే ఎలా పెద్దారెడ్డి..!!

- చేత కానప్పుడు ఆరోపణలు ఎందుకు..?
- ఎర్ర వంక కబ్జాదారులు ఎవరో నిరూపించు..
- అసలైన కబ్జాదారులు నువ్వు, నీ అనుచరులు
- పెద్దారెడ్డి పై ధ్వజం ఎత్తిన టిడిపి కౌన్సిలర్!!!

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** సమాధానం చెప్పకుండా పారిపోతే ఎలా అంటూ టిడిపి కౌన్సిలర్లు మంగళవారం వైసిపి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పై ధ్వజం ఎత్తారు.పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపం వద్ద నుంచి ఎల్లనూరు రోడ్డు మీదుగా వెళ్లిన ఎర్రవంక ఆక్రమణకు గురైంది అంటూ వైసిపి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును తీవ్రంగా టిడిపి కౌన్సిలర్లు తీవ్రంగా ఖండించారు. ఎర్ర వంక ఎలా ఆక్రమణకు గురైందో ఆధారాలతో నిరూపించాలని టిడిపి కౌన్సిలర్లు మంగళవారం పెద్దారెడ్డి ని ప్రశ్నించారు. సమాధానం చెప్పాల్సింది అంటూ పెద్దారెడ్డి తండ్రి రామిరెడ్డి విగ్రహం ఎదుట నిరాహార దీక్షకు దిగారు. ముందుగా టిడిపి కౌన్సిలర్లు జెసి నివాసం నుండి ర్యాలీతో ఎమ్మార్వో కార్యాలయని కి చేరుకొని ఎర్ర వంక ను సర్వే జరపాలని వినతి పత్రం అందించారు. అనంతరం పెద్దారెడ్డి తండ్రి రామిరెడ్డి విగ్రహం వద్దకు చేరుకుని విగ్రహాన్ని శుభ్రం చేసి వినతి పత్రం అందజేసి నిరాహార దీక్ష దిగారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ ఎర్ర వంక ఎలా ఆక్రమణకుగురైందో సమాధానం చెప్పకుండా పారిపోతే ఎలా పెద్దారెడ్డి అని ప్రశ్నించారు.అసలైన కబ్జాదారులు నువ్వు నీ అనుచరులు అన్నారు.భగత్ సింగ్ నగర్ లో రెండు సెంట్లు మున్సిపాలిటీ స్థలం ఆక్రమించి నువ్వు ఇల్లు నిర్మించలేదా, అలాగే కబ్జా చేసినట్లు జిల్లా సర్వే అధికారులు రిపోర్ట్ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే అంబటి రాఘవరెడ్డి బజార్ బ్యాంకు పక్కన కాలువను కబ్జా చేసి రోడ్డు నిర్మాణం చేపట్టలేదా అంటూ ప్రశ్నించాడు. అలాగే ఎర్ర వంక ను ఆక్రమించిది నీ అనుచరుడు జాన్సన్ ఇంటి నిర్మాణం చేపట్టాడని తెలిపారు. ఎమ్మార్వో కు ఫిర్యాదు చేయడం జరిగిందని సర్వేలో ఆక్రమణ కట్టడాలు తెలుస్తామని ఉల్చడానికి మేము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. ఎక్కడ ఎర్ర వంక కబ్జా గురైంది నీకు తేల్చాలని మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిలర్లు చేపట్టిన నిరాహారదీక్షకు మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి సంఘీభావం తెలిపారు. అనంతరం తాసిల్దార్ సోమశేఖర్ మాట్లాడుతూ.. ఎర్ర వంకను పూర్తిస్థాయిలో సర్వే చేపడతామని తదనంతరం నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఆక్రమణకు గురైనట్లు తెలిస్తే తదుపరి ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మార్వో ఇచ్చిన వివరణతో కౌన్సిలర్ దీక్షను విరమించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు, టిడిపి కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కమిషనర్ కార్యాలయం ఎదుట సచివాలయ ఉద్యోగుల ధర్నా..







**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** సచివాలయాల్లో పనిచేస్తున్న వివిధ కేటగిరిలకు చెందిన సచివాలయ కార్యదర్శులు నగరపాలక సంస్థ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్యాజువల్ లీవ్ శాంక్షన్ కొరకు ఇబ్బందులు ఉన్నాయని తెలియజేశారు. సచివాలయ కార్యదర్శి కేవలం కమిషనర్ నుండి అనుమతి తీసుకోవాలంటే తీవ్ర జాప్యం జరుగుతుందని వారి వారి సెక్షన్ హెడ్స్ కి అనుమతి మంజూరు చేసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. చాలా సచివాలయాలలో ప్రింటర్స్ పనిచేయట్లేదని వాటి వల్ల రోజువారి విధి నిర్వహణకు సచివాలయ సిబ్బంది చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే సచివాలయంలో త్రాగునీటి సౌకర్యం కల్పించాలని మరుగుదొడ్లు సౌకర్యం లేక మహిళా సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్లపై కమిషనర్ స్పందిస్తూ ప్రింటర్లు పది రోజుల్లో కొత్తవి సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే త్రాగునీరు వెంటనే ప్రతి సచివాలయానికి క్యాన్ ద్వారా మంచినీటిని తరపున చేయాలని ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ చెందిన షాకీర్ కి మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. అలాగే సీఎల్ మంజూరు కోసం సెక్షన్ హెడ్స్ మంజూరు చేసే విధంగా వెంటనే సర్కులర్ జారీ చేయాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులు ప్రతినిత్యం ఏదో ఒక సర్వే చేస్తూ ఉంటారని సొంత సెల్ ఫోన్లు వాడడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అవి రిపేరు రావడం డేటా వినియోగం అయిపోవడం మొదలైన ఇబ్బందులు ఉన్నాయని ప్రభుత్వమే సర్వేల కొరకు సెల్ఫోన్ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని కార్యదర్శులు విజ్ఞప్తి చేశారు ఇది రాష్ట్రస్థాయి అంశమని మీ విజ్ఞాపన ను పై అధికారుల దృష్టికి పంపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ ఎం. వీర నారప్ప, జనరల్ సెక్రటరీ డి. వినయ్ కుమార్, వైస్-ప్రెసిడెంట్ లక్ష్మీకాంత్ ,ట్రెజరర్ ముత్యాలప్ప, అసోసియేట్ ప్రెసిడెంట్ పి జ్యోతి చిన్నరప్ప, రామకృష్ణ , డి సుదాకర్,అశ్వత్ రెడ్డి కృష్ణమూర్తి, విమల, నాగరాజు, ముత్యాలప్ప, సీరాల చంద్ర, జబీవుల్ల, క్రిష్ణమూర్తి, శ్రీమతి జైనబ్, సాయికుమార్, మల్లన్న, గురుప్రసాద్, గంగాదర్, రవి,రమేష్, వన్నూరుస్వామి ఇతర సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లా లో మాత శిశు మరణాలపై సమీక్ష



**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 16:** వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయము నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఈ.బి దేవి అధ్యక్షతన మాతా శిశు మరణాల సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశం లో జిల్లా వ్యాప్తంగా జరిగిన ఆరు శిశు మరణాల పైన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డి యం హెచ్ మాట్లాడుతూ..హై రిస్క్ కేసుల పై క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది తీసుకుంటున్న చర్యల పై ఆరా తీశారు. గర్భిణీ సేవలు ప్రసవానంతర సేవలలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు. హై రిస్క్ కేసుల కు సంబంధించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న పరీక్షలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా సంబంధిత అధికారులు సమావేశాలు జరపాలని పేర్కొన్నారు. గర్భవతిగా ఉన్న సమయంలో అందాల్సిన సేవలు మరియు ప్రసవానంతర సేవలపై క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మాతా శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశం లో .డా.డేవిడ్ సెల్వ రాజ్, డా.శశిభూషణ్ రెడ్డి,డా. శ్రీనివాస్ రెడ్డి ,డా. విష్ణుమూర్తి , డా. శ్రీధర్ (పీడియాట్రిషన్) డా. రేణుక(గైనకాలజిస్ట్) పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగ భద్రతపై అవగాహన ర్యాలీ



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :-** పట్టణం లో మంగళవారం విద్యుత్ డి ఈ రాజశేఖర్ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగ భద్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి టీ సర్కిల్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీల ముఖ్యంగా విద్యుత్ వినియోగంలో పాటించే వలసిన భద్రతా నియమాలను ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల తమ ఇళ్లలో తాతకాలికంగా వైర్లు ఉపయోగించడం వల్ల ఎక్కువగా విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు ప్రజలకు తెలియజేశారు. విద్యుత్ వినియోగంలో అశ్రద్ధ భావం వద్దని ప్రతి ఒక్కరు కూడా నియమ నిబంధనలు పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

## తెదేపా జిల్లా అధ్యక్షులుగా మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

### హర్షం వ్యక్తం చేసిన సింగల్ విండో అధ్యక్షుడు గణేష్





**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 16:** మడకశిర నియోజకవర్గంలో అభివృద్ధికి నిరంతర కృషి చేయడంతో పాటు నియోజకవర్గ స్థాయి మడకశిర క్యాడర్ ను శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షునిగా శాసనసభ్యులు టిటిడి పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజును నియమించడం ఆనందానికి హద్దులు లేకుండా ఉందని అమరాపురం మండలం మాజీ మండల కన్వీనర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ జిల్లా నాయకులు హోదాలో ఎనలేని కీర్తిని పొంది ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని మనస్ఫూర్తిగా మండల తెలుగుదేశం పార్టీ నాయకుల తరపున కోరుకుంటున్నాట్లు ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇప్పుడిప్పుడే మడకశిర నియోజకవర్గంలో ఎక్కడ లేని విధంగా పరిశ్రమలను ఏర్పాటు చేయడంలో గాని గత ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణ జలాలను అమరాపురం చెరువుకు నింపే కార్యక్రమాల్లో గాని ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ఆహ్వానించడంలో గాని తనదైన శైలిలో వడకశిర నియోజక వర్గం ప్రజల గుండెల్లో ముద్ర వేసుకున్నటువంటి ఎమ్మెస్ రాజుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ అన్నారు.

## జె ఎన్ టి యూ ఏ జాతీయ సేవ పథకం ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు..



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల అనంతపురం జాతీయ సేవ పథకం యూనిట్ 3 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపు లో భాగంగా ఆరవ రోజున గ్రామస్థులకు కిమ్స్ సవీరా ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో షుగర్, బీపీ, 2డి ఏకో, ఈ సి జీ, దంతాలు, కంటికి, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో జాతీయ సేవ పథకం అధికారి డా.జీ. మమత, జాతీయ సేవ పథకం వాలంటీర్లు, గ్రామస్థులు, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శిశు సంక్షేమాభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయండి

### ఎమ్మెల్యే పల్లె సింధూర



**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** క్షేత్రస్థాయిలో మహిళా శిశు సంక్షేమ అభివృద్ధికి చిత్తశుద్ధితో అంగన్వాడి కార్యకర్తలు పనిచేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. మంగళవారం పుట్టపర్తి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 451 మంది అంగన్వాడి కార్యకర్తలకు ఎమ్మెల్యే 5జి మొబైల్ లను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన టెక్నాలజీ వినియోగంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశంలోనే ఎంతో ముందంజలో ఉన్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అంగన్వాడీల పాత్ర ఎంతో కీలకమన్నారు. ప్రభుత్వ పథకాలు విజయవంతం చేయడంలో మీ పాత్ర ఎంతో ఉందన్నారు.అంగన్వాడీలు చిన్నారులకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించి మంచి విద్యను అందించే విధంగా చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు. అంగన్వాడి కార్యకర్తల కోసం రూ.12 వేలు విలువ చేసే 5జి మొబైల్ ఫోన్లు ను అందించి నూతన సాంకేతిక విధానాలతో మహిళ శిశు సంక్షేమ అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళల పక్షపాతి అని కొనియాడారు. గత వైసిపి పాలనలో అంగన్వాడీలకు ఎలాంటి న్యాయం జరగలేదని చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే అంగన్వాడీలకు రూ .11,500 వేతనాన్ని పెంచారన్నారు. నియోజకవర్గంలోని 451 మందికి అంగన్వాడి టీచర్లకు ఐసీడీఎస్ పిడి ప్రమీల ఆధ్వర్యంలో 5జి మొబైల్ లను ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. మినీ హెల్పర్ల నుంచి అప్గ్రేడ్ అయిన 88 మందికి పదోన్నతి పత్రాలను అందజేశారు. పలువురు చిన్నారులకు ప్రభుత్వం అందించిన మినీ కిట్స్ ను అందజేశారు.

## దివ్యాంగుల కమ్యూనిటీ హాలు కోసం స్థలాన్ని కేటాయించండి



**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 16:** అనంతపురం రూరల్ మండలం డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ కి "ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి" నుంచి కమ్యూనిటీ హాల్ కోసం అర్జీ ఇవ్వడం జరిగింది. తహసీల్దార్ గారు అందుబాటులో లేకపోవడంతో ఉమ్మడి అనంతపురం జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి, ఫోన్లో మాట్లాడి విషయం చెప్పడం జరిగింది. స్పందించిన తహసీల్దారు డిప్యూటీ తహసిల్దార్ కి మీ వినతిపత్రం అందజేయండి. నేను తప్పకుండా స్థలాన్ని చూసి కమిటీ హాలు కోసం స్థలాన్ని కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా దాదాపు సదరం సర్టిఫికెట్ కలిగి పింఛన్ పొందుతున్న దివ్యాంగులు 46 వేల మంది సదరం సర్టిఫికెట్ కలిగి పింఛన్ పొందలేని వాళ్లు దాదాపు 14 వేల మంది ఉన్నారు.. మొత్తం 60 వేల మంది పైగా దివ్యాంగులు అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్నారు. వీరందరూ వివిధ పనుల పైన లేక సమస్యల పైన జిల్లాకు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. వచ్చిన పని పూర్తి కాని పక్షంలో సేద తీరడానికి కమిటీ హాల్ నందు ఉంటారు. మేము ఎంతమంది ఎమ్మార్వోలకి, కలెక్టర్లకి ఎన్నిసార్లు అర్జీలు పెట్టుకున్న మా దివ్యాంగులకు కమిటీ హాలు కొరకు స్థలాన్ని కేటాయించలేదు. అన్ని రకాల కులాలు, మతాలు కలిపితేనే మా దివ్యాంగులు. మా దివ్యాంగులకు పరిస్థితి అత్యంత దారుణం... దయచేసి మా దివ్యాంగులకు కమ్యూనిటీ హాల్ కొరకు స్థలాన్ని కేటాయిస్తే కలెక్టర్ ద్వారానో ఎంపీ ఫండ్ ద్వారానో నిర్మాణం కోసం పాటుపడతామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి అనంతపురం జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి, శి%శీ%గనమల నియోజకవర్గం అధ్యక్షులు ఈశ్వర్, మైనార్టీ కార్యదర్శి రసూల్, వికలాంగుల సహాయకుడు సుధాకర్, మరియు నాగభూషణ, ధనుంజయ పాల్గొన్నారు.

## సామాజిక వైద్యశాస్త్ర విభాగపు రాష్ట్రస్థాయి సదస్సులో ఉత్తమ పేపర్ ప్రజెంటేషన్‌గా పీజీ డాక్టర్ రాజేంద్ర కు బహుమతి

### అభినందించిన అనంత వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ



**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 16:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయిలో ఆంధ్ర మెడికల్ కాలేజీ, విశాఖపట్నం లో ఈ నెల 12,13 వ తేదీన జరిగిన 30 వ ఐ. ఏ. పి. ఎస్. ఎం మరియు ఐ.పి.హెచ్.ఏ కాన్ఫరెన్స్ లో హ్యూమన్ మిల్క్ బ్యాంక్ గురించి పరిశోధనలు చేసిన పీజీ విద్యార్థి డాక్టర్ కే రాజేంద్ర ప్రెసెంట్ చేసిన పేపర్ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డు పేపర్ గా ఎంపికవ్వడం పట్ల సామాజిక శాస్త్ర వైద్య విభాగం సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.న్యూట్రిషన్ ఎన్సిడి క్విజ్ పోటీ లో అనంతపురం వైద్య కళాశాల సామాజిక వైద్యశాస్త్ర విభాగానికి చెందిన పీజీ విద్యార్థులు డాక్టర్. కె. రాజేంద్ర, డాక్టర్.పి. కస్తూరి, మరియు డాక్టర్.జి. రోనాల్డో మూడో బహుమతి సాధించారు. అందుకుగాను సామాజిక వైద్యశాస్త్ర విభాగానికి చెందిన ఆచార్యులు డాక్టర్ పి మధు డాక్టర్ వాల్మీకి శ్రీనివాస్ కుమార్ డాక్టర్. ఆది నటేష్ కుమార్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్లు పీజీ విద్యార్థులు మర్యాదపూర్వకంగా వైద్య కళాశాల ప్రధాన చార్యులు డాక్టర్ విజయ శ్రీ ని కలవడం జరిగినది. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాల అనంతపురం ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయ శ్రీ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు తీసుకురావాలని పీజీ విద్యార్థుల కు సూచించారు. అవార్డులు రావడానికి ప్రధాన కారణమైన సామాజిక వైద్యశాస్త్ర విభాగపు ఉపాధ్యాయులను అభినందించడం జరిగినది. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో ఈ సంవత్సరం నుంచి సామాజిక వైద్యశాస్త్ర విభాగంలో ఉన్న పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ స్థానం సంపాదిస్తే తన వంతుగా ఆ డాక్టర్ కి లక్ష రూపాయల నగదు బహుమతిని అందిస్తానని ఎస్ పి ఎం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వాల్మీకి శ్రీనివాస్ తెలిపారు. ఈ చక్కటి అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎస్ పి ఎం ప్రధాన విభాగాధిపతి మరియు వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ తెలుగు మధుసూదన్ పీజీ లకు తెలిపారు. రాష్ట్రస్థాయి సదస్సులో అనంతపురం వైద్య కళాశాలకు దక్కిన ఈ అవకాశాన్ని దేశస్థాయిలో కూడా తీసుకొని వచ్చే విధంగా కృషి చేయాలని ప్రధాన చార్యులు తెలపడం జరిగినది. ఈ సమావేశంలో సామాజిక వైద్యశాస్త్ర విభాగపు డాక్టర్లు డాక్టర్ రెహమాన్, డాక్టర్ సుమన గోపీచంద్, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ సుష్మ, డాక్టర్ గీతాంజలి, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ నాగ ప్రవీణ్, డాక్టర్ సునీల్, పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు డాక్టర్ శ్రీహర్ష డాక్టర్ రోనాల్డో డాక్టర్ మనిషా డాక్టర్ రాజేంద్ర డాక్టర్ కస్తూరి డాక్టర్ జయ గౌరీ ఉపాధ్యాయేతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కల్లుమరి రైతు సేవ కేంద్రం నందు రైతులకు విత్తనవేరుశెనగ పంపిణీ..



**మడకశిర రూరల్ న్యూస్:** మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు సత్యసాయి జిల్లా మడకశిర మండలం కల్లుమరి రైతు సేవ కేంద్రం నందు మంగళవారం రోజు మడకశిర మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో రైతులకు విత్తన వేరుశెనగ పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగరాజుతో పాటు నరసన్న నారాయణప్ప మల్లికార్జున గోవిందప్ప డీలర్ మధుసూదన్ నాగభూషణం మారుతీరెడ్డి సదాశివరెడ్డి మూర్తి,నారాయణ గౌడ్,ఎన్, మూర్తి,రామలింగప్ప, గోవిందప్ప,రామంజప్ప తదితరులు పాల్గొన్నారు.





# 835 కుక్కలకు ఆపరేషన్లు చేశాం..

## నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలో కుక్కల బెడదని నుంచి నీ స్నేహ అనిమల్ సొసైటీ హర్యానా వారి తో కుక్కలను పట్టి గుత్తి రోడ్డు డంపింగ్ యార్డ్ పక్కన ఉన్న ఏ బి సి సెంటర్ కి తరలించి వాటికి ఆపరేషన్ చేయించినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి తెలిపారు. ఈ సెంటర్లో ఆపరేషన్ ఎలా జరుగుతున్నాయి.. ఆహారం ఎలా అందిస్తున్నారు.. అందరినీ పిలిచి వారి ముందే ఆర్గాన్స్ ప్రత్యక్షంగా లెక్కపెట్టడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని వ్యాక్సినేషన్లు, అలాగే ఆపరేషన్లు క్రమ పద్ధతిలో ఇప్పటికే 30 డివిజన్లు పూర్తి అయిపోయాయి. రాబోయే రోజుల్లో అనంత నగర ప్రజలకి కుక్కల బెడద లేకుండా చేస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి తెలిపారు. ఉప కమిషనర్ డాక్టర్ పావని ఎస్సీ రాజశేఖర్ డాక్టర్లు నిర్వాహకులు సిబ్బంది పాల్గొన్నారు.